వేలం ప్రకటన

లింగంపల్లి మరియు కాచిగూడ దారాస్తాలో శ్రీ రామ్‌కిషన్ రావు నిమ్‌బల్‌కర్, అడ్వొకేట్ బంగ్లా యెదుటగల ప్లాటు విస్తీర్ణము 1400 చ. గ. నెం. A-8-58 గల బంగ్లా నల్లా లైటు, డ్రైనేజీలతో వెంటనే స్వాధీనము చేయబడును. ఇది 1958 సెప్టెంబర్ 7 వ తేదీ ఆదివారం ఉ॥ 10-00 గంటలకు వేలం చేయబడును.

కమర్ అండ్ కంపెని,

ఆక్షనీర్స్ అండ్ కమిషన్ ఏజంట్లు, శంకర్‌బాగ్.

సంపుటం 11 సంచిక 278 | స్థాపితము 1925 రజిష్టరు H నం 45

గోలకొండపత్రిక

హైద్రాబాద్ 6-9-1958 శనివారం | సంపాదకుడు: ఎన్. సరోత్తమరెడ్డి ఎం. ఏ | 4 పేజీలు 7 నయాపైసలు

శ్రీరామచంద్ర విలాస్

వైశ్య భోజన హోటల్

పురానతోపుఖాన నిజాంషాహి రోడ్ ఉస్మాన్‌గంజ్ యెదుట.

మా వద్ద :-

సమరునూనె స్నానమునకు వేడినీళ్ళు మరియు రుచికరమగు భోజనము పెద్దుతో సహా

ప్రతి శుక్రవారం స్పెషల్ యింతెజాం యుండును.

ఇంటి నెం. 5-3-598 ప్రొప్రయిటర్ చల్ల రామయ్య గుప్త.

100909

గోదావరినది వరదల ఉద్ధృతం గమనార్హంగా తగ్గుదల

శ్రీ ఎ. పి. జైన్ ప్రకటనకు యు.పి. ముఖ్యమంత్రి ఆశ్చర్యం

ఆహారం రాష్ట్రబాధ్యతేనని కేంద్ర మంత్రి అనడం సరికాదని వివరణ

లక్నో, సెప్టెం 5

ఆహార సమస్య రాష్ట్ర బాధ్యతకు లోబడినదని కేంద్ర ఆహార మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ లోకసభలో ప్రకటించడంపట్ల ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్ నేడు ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో ముచ్చటిస్తున్న ముఖ్యమంత్రి సాంకేతికంగా చూస్తే ఆహారోత్పత్తి తమ బాధ్యతేనని, ఎందుకంటే వ్యవసాయం రాష్ట్ర జాబితాలో ఉన్నదనీ అన్నారు. కాని రాజ్యాంగం ప్రకారంకూడ ఆహార పంపిణీ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల సమష్టి బాధ్యతకు లోబడిన అంశమని ఆయనన్నారు.

అదీగాక రాష్ట్రాలు స్వతంత్రమైనవికావనీ, స్వతంత్ర విభాగాల్ని అవలంబించలేవనీ ఆయనన్నారు. అవి కేంద్ర విభాగాలకు తలబగ్గాలి. అవాకాక రాష్ట్రాలకే స్వాతంత్ర్యంఉంటే యింతకుముందు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుండి తిండిగింజల ఎగుమతిని నిషేధించి ఉండేది.

ఆహార సమస్య పరిష్కారంలో ప్రభుత్వానికీ, ప్రతిపక్షాలకూ మధ్య సహకారం అవసరమని ప్రజా సోషలిస్టు నాయకుడు ఆచార్య కృపలానీ చెప్పిన దానితో డా॥ సంపూర్ణానంద్ ఏకీభవించారు. "అయితే దీనికి తగు వాతావరణం ఉన్నప్పుడే ప్రభుత్వం ప్రతిపక్ష సహకారాన్ని స్వీకరించగలదని ఆయనన్నారు. ఆందోళనలు కొనసాగుతుండగా ప్రభుత్వం ప్రతిపక్షాల సహకారాన్ని కోరలేదన్నారు. కాని రాజకీయ రాజీకి ప్రస్తుత వాతావరణం అనుకూలంగాలేదు" అని ఆయనన్నారు.

పంజాబ్ ప్రజాభ్యున్నతికి కృషి

గవర్నర్‌గా నియమించబడిన శ్రీ గాడ్గిల్ ఆశాభావం

పూనా, సెప్టెం 5

"ఎట్టి రాజకీయ, సాంఘిక, మత పాక్షిక భావాలు లేకుండా రాష్ట్ర ప్రజల అభివృద్ధికి సాధ్యమైన విధంగా కృషిచేయాలనే ఉద్దేశంతో పంజాబ్ వెడుతున్నాను" అని పంజాబ్ గవర్నర్‌గా నియమించబడిన శ్రీ ఎన్.వి. గాడ్గిల్ నేడిక్కడ తన గౌరవార్థం మహారాష్ట్ర వాణిజ్యమండలి ఏర్పాటు చేసిన సన్మానసభలో మాట్లాడుతూ అన్నారు.

పంజాబ్‌లో తనకు అనేక బాధ్యతలుంటాయని తనకు తెలుసుననీ వాటిని సమర్థవంతంగా నిర్వహించాలనిఅనుకొంటున్నాననీ ఆయనన్నారు.

దేశ నాయకుల ఆజ్ఞను శిరసావహించాలనే ఉద్దేశంతో ఆ ఉన్నత పదవికి తానంగీకరించానని ఆయన న్నారు.

తన నియామకాన్ని ఆ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలూ హర్షించినందుకు శ్రీ గాడ్గిల్ సంతోషం వెలిబుచ్చారు.

విదేశాలకు జనరల్ తిమ్మయ్య ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెం 5

భారత సర్వసేనాని జనరల్ కె. ఎస్. తిమ్మయ్య, బ్రిగేడియర్ కపూర్‌తో కలసి నిన్నఉదయం ఢిల్లీ నుండి బయలుదేరి లండన్ మీదుగా కేనడా, అమెరికాలకు వెళ్ళారు.

ఢిల్లీ 'జూ'కు నృత్యంచేసే ఏనుగు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5

ఢిల్లీ జంతు ప్రదర్శనశాలకు నృత్యంచేసే ఏనుగు ఉంది.

ఈ విషయాన్ని సభలో శ్రీ రామకిషన్ ప్రశ్నకు జవాబిస్తూ వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ కృష్ణప్ప వెల్లడిచేశారు.

ఢిల్లీ జంతు ప్రదర్శనాలయం ఐదేండ్లలో నిర్మించబడుతుందని ఆయనన్నారు. అయితే అది 1959 ఏప్రిల్‌లో అధికారికంగా ప్రారంభించబడుతుంది. దీనిపై యిప్పటికే రు. 80 లక్షలు ఖర్చయింది. మొత్తం రు. 5 కోట్లు ఖర్చవుతుందని అంచనా.

ఈ జంతు ప్రదర్శనాలయము పూర్తి అయితే ఆసియాలోకెల్లా పెద్దదిగా ప్రపంచంలోని జంతుప్రదర్శనాలయాలలో చెప్పుకోదగ్గదిగా ఉంటుందని ఆయనన్నారు.

యు.పి. మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

లక్నో, సెప్టెం 5

ఉత్తరప్రదేశ్‌లోని సంపూర్ణానంద్ మంత్రివర్గంపై ప్రతిపాదించబడిన అవిశ్వాస తీర్మానం నేడు రాష్ట్ర శాసనసభలో త్రోసివేయ బడింది. తీర్మానానికి అనుకూలంగా 95 ఓట్లు రాగా వ్యతిరేకంగా 269 ఓట్లు వచ్చినవి.

సభ రెండు రోజులపాటు తీర్మానంపై చర్చజరిపింది.

గమనిక

కృష్ణాష్టమి సందర్భముగా మా కార్యాలయమునకు నేడు సెలవు. కావున రేపటి పత్రిక వెలువడదు,

గో. ప. మే.

పలుతావులలో విపరీతంగా నష్టం

దుమ్ముగూడెం హెడ్‌లాక్‌కు ఇరువైపులా ముప్పని అడుగుల లోతున గండ్లు

హైద్రాబాద్, సెప్టెం 5

గోదావరి పొంగు క్రమంగా తగ్గుచున్నా వరదనీరు పూర్తిగా తగ్గిపోవడానికి కనీసం ఇంకొక మూడు రోజులయినా పట్టగలదని భావింపబడుచున్నది.

ధవళేశ్వరం ఆనకట్ట వద్ద గోదావరి నీటిమట్టం 18.3 అడుగులు ఉన్నది. అనగా 12 గంటలలో ఒక అడుగు తగ్గినది. కూనవరం వద్ద గూడ నిన్నటికంటే నీటిమట్టం నాలుగు అడుగులు తగ్గినది.

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ప్రమాద స్థాయికి 48.2 అడుగుల క్రింధికి తగ్గినది. భద్రాచలం అసిస్టెంట్ కలక్టర్ సూర్యనారాయణ వరదదెబ్బ తిన్న గ్రామాల పర్యటించి ఆహార ధాన్యాలను బాధితులకు పంచిపెట్టారు. ఈ గ్రామాలలో ప్రతిచోటా వరదలవల్ల విపరీతమైన నష్టం వాటిల్లినది. రాకపోకలు, వార్తాహరాకపోకల్యాలు ఇంకా పునరుద్ధరింపబడలేదు. దుమ్ముగూడెం ఆనకట్టవద్ద హెడ్‌లాక్‌కు రెండువైపులా ముప్పది అడుగులలోతు గండ్లు పడినవని, టెయిల్‌లాక్ గేట్లలో ఒకటి పూర్తిగా విడిపోయి కొట్టుకొనిపోయినదని అనధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఆదిలాబాదు జిల్లా సిర్పూర్ తాలూకాలోవరదలవల్ల ఆస్తిపాస్తులకు అధిక నష్టం కలిగినది. దాదాపు దిగ్రామాలు కొట్టుకొనిపోయినాయి. మరో 15 గ్రామాలలో చాలా ఇండ్లు కూలిపోయినవి. ఈ తాలూకా వరద బాధితులకు సహాయం చేయవలసినదిగా బి. గంగారామ్ ఎమ్. ఎల్. సి. ఒక ప్రకటన చేశారు

కడమ్ డామ్‌కు గండ్లు పడటంవల్ల నష్టపడిన గ్రామస్థుల సహాయార్థం భారత సాంఘిక సేవాసంఘ నిర్మల్ శాఖ రు. 1006 విలువ గల ఆహార ధాన్యాలను వస్త్రాలను ఇచ్చినది. ఇంకా వరద బాధితులకుగాను నిర్మల్ కేంద్ర ప్రాథమిక పాఠశాల కమిటీ రు. 150 విలువచేసే ధాన్యం పట్టణము న్సిపాలిటీ రు. 300 వస్త్రాలు నిర్మల్ హైస్కూలు విద్యార్థులకమిటీ రు. 100 ధాన్యం విరాళంగా ఇచ్చినవి.

ఆర్య సమాజ నాయకుడు పండిత్ నరేంద్రజీ ఒకప్రకటనలో కడం ప్రాజెక్టుకు గండ్లు ఫడటంపై న్యాయ విచారణ జరుగాలనికోరారు. ఈప్రాజెక్టుకు గండ్లు పడటానికి కారణం అక్కడపని చేస్తున్న ఇంజనీర్ల నిర్లక్ష్య ప్రవర్తన, డామ్ కట్టిన కాంట్రాక్టర్లు ఎక్కువ లాభాలు తీసి పనులు సరిగా నిర్వహించక పోవడం మొదలగునవని వీరు వివరించారు.

గడచిన కొన్నిరోజులలోగా గోదావరి నది వరదలలో రాజమండ్రి మొదలగు స్థలాలలో చాలా కలప వరదల్లో కొట్టుకొని పోయినదని తెలుస్తున్నది. రాజమండ్రి వరంగల్లకు చెందిన ఇద్దరు వర్తకులకే 60 వేల క్యూబిక్ అడుగుల కలప నష్టమై రు.4 లక్షల నష్టం సంభవిల్లినదట,

ఇటీవల కురిసిన విపరీత వర్షాలవల్ల ఆసిఫాబాద్ వద్ద గల పెద్ద వాగు పొంగి ప్రక్కనే వున్న గూడవల్లిలోని మాల మాదిగల ఇండ్లు 40 కొట్టుకపోయినవి. మిగతాఇండ్లలో పూర్తిగా నీళ్ళు నిల్చుటవల్ల అనేకము నేలకూలినవి. ఇల్లు కూలి ఒక కోడె చచ్చిపోయింది. ఈ మన్య ప్రాంతమునుండి బయటి ప్రాంతమునకు ప్రధాన రహదారిలో నున్న "పెద్ద వాగు బ్రిడ్జి" పూర్తిగా ధ్వంసమైనది. దీనితో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయినవి. ఇచ్చటకు 10 మైళ్ళ దూరంలో వున్న "వాకిడి" అనే గ్రామంవద్ద ఒక వాగు పొంగి వాకిడిలో కొన్నిఇండ్లు కొట్టుకపోయినవి. కొన్నిఇండ్లు నేలకూలినవి కొన్ని కుటుంబాలవారికి కట్టు బట్టలు తప్ప ఏమీ మిగులలేదు. వాకిడి వద్ద బ్రిడ్జికూలుటవల్ల రాజాలుఆసిఫాబాదుల రాకపోకలు బందుఅయినవి.

ఒంటికాలిపై తపస్సు

అహ్మదాబాదు, సెప్టెం 5

సబర్‌కాంతా జిల్లాగోవాల్ గ్రామంలో నది ఒడ్డున గత వారం రోజులనుండి భగవాన్ దాస్‌జీ అను సాధువు ఒంటికాలిపై ప్రపంచ శాంతికై తపస్సు చేస్తున్నాడు. వేలకొలది పరిసర గ్రామస్థులు వచ్చి సాధువును దర్శిస్తున్నారు.

ఉపరాష్ట్రపతి 70 వ జన్మదినం

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 5

ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ 70వజన్మదినోత్సవం నేడు. రాష్ట్రపతి, ప్రధాని, హోంమంత్రి ఇతర కేంద్ర మంత్రులు రాధాకృష్ణన్‌కు జన్మదిన శుభాభినందనల తెలిపారు.

వరంగల్ జిల్లాలో కలరావ్యాధి తీవ్రత

దాదాపు 300 మంది మరణించి ఉంటారని అంచనా

(స్వ. వి.)

వరంగల్, సెప్టెం 5

వరంగల్లు జిల్లాలో "కలరా" వ్యాధి నానాటికి తీవ్రరూపం దాల్చుతున్నట్లు నేడిక్కడికి అందిన సమాచారాలవల్ల తెలుస్తున్నది. వివిధ ప్రాంతాలనుండి ప్రజలు "కలరా" లేని ప్రాంతములకు వెళ్ళుతున్నట్లుకూడా తెలుప బడుతున్నది.

గత రెండు రోజుల క్రితం వరంగల్లుకు 5మైళ్ళ దూరానగల మడికొండ గ్రామంలో "కలరా" వ్యాపించినది. గత సోమవారం జిల్లాకలెక్టరు కార్యాలయంలో జిల్లాలో కలరా నిరోధించుటకుగాను-జిల్లా ఆరోగ్య మరియు ఇతర శాఖాధికారుల సమావేశం ఒకటి జరిగింది. యీ సమావేశంలో "కలరా" నిరోధమునకు తక్షణ చర్యలు గైకొనవలయునని తీర్మానించ బడినది.

డా॥ గయాసొద్దీన్ వివరణ

యీ సందర్భంలో మా విలేఖరితో మాట్లాడుతూ, ప్రాంతీయ ఆరోగ్య శాఖ అసిస్టెంటు డైరెక్టరు డాక్టరు గయాసొద్దీన్ యీ విధంగా తెలిపినారు. "వరంగల్లు జిల్లా, మహబూబు ఆబాదు తాలూకాలో గతవారం 150 మందికి పైగా "కలరా" సోకి అందు 80 మందికిపైగా మరణించారు. యీ వ్యాధి మహబూబు ఆబాదు పట్టణం, వెనుగొండ, మాధాపూర్ తండా, వల్లేపల్లి, నెల్లికుదురు, నైనాల, దాట్ల, నేరడ, మల్లాల, మేతరాజుపల్లి, పత్తేపూరు, నర్సింలపేట, చినవంగర మరియు నడివాడ గ్రామాలలో కలదని" అన్నారు.

"వరంగల్లు తాలూకాలో 250మందికి పైగా యీ వ్యాధి సోకి అందు 140 మందికి పైగా చనిపోయినారు. యీ వ్యాధి అయినోలు, కాకర్లపల్లి, పంతిని, కట్యాల్, వర్ధన్నపేట - మరియు తండా, కొత్తపల్లి, రాయపర్తి లేఖర్తి, తమ్మడపల్లి, సన్నూర్, పెరికేడు, తిరుమలపల్లి, బగలాపురము మరియుమడికొండ గ్రామాల్లోకలదు"

నర్సంపేట తాలూకాలో

నర్సంపేట తాలూకాలో రెండు మూడు గ్రామాలలో కూడా కలరా యున్నట్లు డా॥ గయాసొద్దీన్ తెల్పినారు మొత్తం ఎనమండుగురు హెల్తు ఇన్సుపెక్టర్లను ఇద్దరు డాక్టర్లను ఎనిమిది ప్రాంతాలలో "కలరా" నిరోధించటానికి ఏర్పాటు చేశామని తెల్పినారు. దాదాపుఇంతవరకు 50 వేలకు పైగా కలరా టీకాలు వేయబడినట్లు డాక్టర్ గయాసొద్దీన్ ప్రకటించారు.

వరంగల్ నగరంలోకూడ

యీ వ్యాధి వరంగల్లు నగరంలో కూడా ప్రవేశించినట్లు పురపాలక సంఘాధికారులు ప్రకటించారు. ఇంతవరకు ఇద్దరికి యీవ్యాధి సోకి అందు ఒకరు మరణించినట్లు కూడా తెల్పబడుతున్నది. పట్టణపారిశుద్ధ్యం సరిగా లేనందువల్లనూ - చుట్టుపక్కలనుండి అనగా కలరా ఉన్న గ్రామాల నుండి ప్రజలు వచ్చినందువల్లను పట్టణంలోకి కలరావచ్చినట్లు భావించబడుతూంది.

మొత్తంమీద పట్టణ పారిశుద్ధ్యం గురించి గత సోమవారం కలెక్టర్ ఆఫీసులో జరిగినసమావేశంలో ప్రాంతీయ డైరెక్టర్ కొన్ని ముఖ్య సూచనలు చేసినట్లు ప్రకటించబడింది. ఇటువంటి సూచనలే ఇదివరకు డిప్యూటీ డైరెక్టర్ ఆరోగ్యశాఖ (మలేరియా) గావించియుండిరి. కాని ఆ విషయాలలో వరంగల్లు పురపాలక సంఘం ఏ విధమైన చర్యలు తీసుకొనలేదు. దోమకాటువల్ల మలేరియా కూడా పట్టణంలోఉన్నట్లు తెలుపబడుతున్నది. యీపద్దుక్రింద రు. 14 వందలు కేటాయించబడికూడా మందులు తేబడలేదని మునిసిపల్ ఆరోగ్య శాఖాధికారి తెల్పినారు.

బ్లీచింగ్ పౌడర్ ఉండికూడా క్లోరోనైజ్ చేయకుండా వరంగల్లుకు నీరు సప్లయి చేయబడటంవల్ల నల్లాల నుండి పురుగులు వచ్చుచున్నవి. వీటి నిరోధానికికూడా పురపాలక సంఘం తక్షణ చర్యలు గైకొనవలయునని ప్రజలు కోరుతున్నారు.

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షా ఫలితాల విచారణ

ప్రభుత్వం నియమించిన కమిటిచే పనిప్రారంభం

హైద్రాబాద్, సెప్టెం 5

గత సంవత్సరం జరిగిన ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో ఎక్కువ శాతము విద్యార్థులు తప్పిపోవడానికిగల కారణాల విచారించుటకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పరచిన కమిటీ తన పనిని ప్రారంభించినది. ఇది వివిధ విద్యా సంస్థల సందర్శించి ఇట్టి పరిస్థితి ఉత్పన్నమగుటకు గల కారణాల గ్రహిస్తున్నది.

విజయనగరం మహారాజా కళాశాల రిటైర్డు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. ఎల్. నారాయణ ఈ కమిటి చైర్మన్. సభ్యులు పి. ఆంథోనిరెడ్డి ఎం. ఎల్. ఎ., జి. రంగారావు నాయుడు ఎమ్. ఎల్. సి.

నిన్న నేడు ఈ కమిటి ఇంటవగరాలలోని కొన్ని పాఠశాలల పందర్శించి వానిఅధిపతులతో మాట్లాడినది. కమిటీ అందరు హెడ్మాస్టర్లకూ ఒక ప్రశ్నావళిని పంపినది. తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించేముందుగా ఈప్రశ్నావళికి వచ్చిన సమాధానాల పరిశీలింపగలదు. ఈ కమిటీ అసలుకు 1958నవంబరు ఆఖరులో నివేదికను అందచేయవలసినదిగా ప్రభుత్వంచే కోరబడినా ఇది బహుశః మరికొంత కాలాన్ని నివేదికను సమర్పించడానికి తీసుకొనగలదు. జంట నగరాలలో తన పనిని ముగించుకొని ఇది కర్నూలు జిల్లాను ఈనెల 8 నుండి 18 వరకు పర్యటించి ఆ తర్వాత నెల్లూరు జిల్లాకు వెళ్ళగలదు.

గోవధ నిషేధ ఉద్యమం

7 వ తేదీన ఊరేగింపు

బహిరంగ సభ

హైద్రాబాద్, సెప్టెం 5

గోరక్షణ, గోవధనిషేధాల కొరకై ఈ నెల 7 వ తేదీ ఆదివారం నాడు మధ్యాహ్నం ఒంటిగంటకు శ్రీరామచంద్రవీర్ నిరశనదీక్షను బూని ఉన్న బేగంబజారులోని సనాతన ధర్మ సభ కార్యాలయం నుండి ఒక ఊరేగింపు తీయబడగలదు. ఈఊరేగింపు సాయంత్రము 5 గంటలకు రాజా ప్రతాపగిర్జి కోఠి సుల్తాన్ బజారులో సభ రూపాన్ని దాలుస్తుంది.

పిల్లల కొట్లాటలో ఒక బాలిక హత్య

జహీరాబాద్, సెప్టెం 5

మెదక్ జిల్లా జహీరాబాద్ తాలూకాలోని పాంపిలాపూర్ గ్రామంలో పిల్లలమధ్య ఏర్పడిన తగవు ఒక 9సంవత్సరాల బాలిక హత్యకు దారితీసింది.

పిల్లలు ఏదో చిన్న విషయమై వివాదపడినారట. గాయిబూ, అతని భార్య నీలమ్మ పిల్లలుకూడ అ తగవులో ఉన్నారు. పిల్లలు వారిలో వారు తీవ్రంగా కొట్టుకొన్నారు. గాయిబూ నీలమ్మా అక్కడికివెళ్ళి జోక్యంకలిగించుకొన్నారు-వారుసరోజినిఅనే 9 ఏండ్ల బాలిక చేయిపట్టుకొని తలపై బలమైన గాయాల్ని కలగజేశారు. ఫలితంగా ఆ బాలిక చనిపోయింది.

ఈ సమాచారం చేరగానే పోలీసులు అక్కడికివెళ్ళి హత్యానేరంపై గాయిబును అరెస్టు చేశారు. కాని అతని భార్య నీలమ్మ పరారి అయినది.

ఆడవాళ్ళ పెట్టెలలో ప్రయాణం చేసిన పురుషులు

గత 2 ఏళ్ళలో 1815 మంది

న్యూఢిల్లీ, సెప్టెం 5

గడచిన 2 ఏళ్ళలో 1,815 మంది పురుషులు స్త్రీలకు కేటాయించిన రైలు పెట్టెలలో ప్రయాణిస్తుండగా పట్టుబడ్డారు. 1956-57 లో 1313 మంది 1957-58 లో 502 మంది పురుషులు ఈ విధంగా పట్టుబడ్డారు. ఇందులో 1801 మంది పురుషులపై భారతీయ రైల్వే చట్టంలోని 119 వ సెక్షను కింద కేసు పెట్టడం జరిగింది. వారిలో 1796 మందికి జరిమానా, 5 గురికి కారాగార శిక్షపడింది.

రైల్వే శాఖ ఉపమంత్రి (శ్రీ) పానవాజ్‌ఖాన్ రాజ్యసభలో ఈవేళ శ్రీ నవాబ్‌సింగ్ చౌహాన్ ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ పై సమాచారాన్ని తెలియజేశారు.

'శీలాన్ని, విజ్ఞానాన్ని పెంపొందించుకొనండి'

హిందూ కాలేజి విద్యార్థులసభలో శ్రీ ఎ. కాశేశ్వరరావు ఉద్బోధ

గుంటూరు, సెప్టెంబరు 5

"ఈ నాడు దేశంలో అనేక అక్రమాలు జరుగుతున్నవి. వానిలోముఖ్యముగా పేర్కొనదగినది లంచగొండితనం. అది జలగలాగా సమాజాన్ని పట్టుకొని పీడిస్తున్నది. దాన్ని అంతమొందించాలి. దీనితర్వాత చెప్పుకోదగిన అక్రమం నైతిక పతనం; దీన్ని పూర్తిగా రూపుమాపాలి. భావి భారత పౌరులుగాలోయే మీరు ఈరెండింటి విషయంలో తగినజాగ్రత్తల్ని తీసుకొని ఉన్నత శీలం, ఉత్తమ విజ్ఞానం సంపాదించుకొని దేశాన్ని ముందుకు నడపండి. ఇదేఈనాడు మీకాధ్యత" అని హిందూ కాలేజి విద్యార్థియానిచేసునను ప్రారంభిస్తూ,ఆంధ్రప్రదేశ్ శాసనసభస్పీకర్ శ్రీఅయ్యదేవర కాశేశ్వరరావు ఉద్ఘాటించారు.

సభకు శ్రీ డి.ఎస్. సుబ్రహ్మణ్యం (ఎ ఎల్.సి.) అధ్యక్షత వహించారు.

హిందూ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వి. సుబ్బారావు స్వాగత వచనాలు పలకారు.

శ్రీ కాశేశ్వరరావు మాట్లాడుతూ ఈనాడు దేశంలో భారీఎత్తున అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు జాతీయవిస్తరణ కేంద్రాలలో జరుగుచున్నవనీ, అవి గ్రామీణ జీవితాన్ని బాగుచేయటానికై ఏర్పడినవనీ, గ్రామస్వరాజ్యం అంటే జాతీయవిస్తరణ కేంద్రాలేనని గ్రామస్వరాజ్య నిర్మాణ సాధనకై విద్యార్థులు కృషిచేయాలని అన్నారు.

ఆర్థిక సమానత్వంగూర్చి ప్రసంగిస్తూ భవిష్యత్తులో జీవితాన్ని చాలా స్వల్పపు ఖర్చుతో వరుపుకోవలసివస్తుందనీ, ఆర్థిక సమానత్వంకోసం జరిగే కృషిలో అలా జరుపుకొనక తప్పదనీ, కనుక విద్యార్థులు చాలా నిరాడంబరంగా జీవించటానికి ఇప్పటినుంచే అలవాటుచేసికోవాలనీ అన్నారు.

"దేశ కల్యాణంయందు విశ్వాసం కల్గి, ఆంధ్ర రాష్ట్రాన్ని భారతదేశం మొత్తంమీదగల రాష్ట్రాలన్నింటిలోకి సముజ్వల చైతన్యంగలదాన్నిగా తీర్చిదిద్దండి, ఒక తేజోవంతమైన రాష్ట్రముగా చేసికోండి. ఉత్సాహంగాపని చేయండి."

అనంతరం సభాధ్యక్షులు ఏలూరు సి ఆర్. కాలేజిప్రిన్సిపాల్ శ్రీడి.ఎస్. సుబ్రహ్మణ్యం ఉపన్యసిస్తూ, హైందవ నాగరికత హైందవ దృక్పథం-వీనిని గూర్చి తెలియజేశారు.

దానధర్మాలు చేయటానికి గాను' ఇతరులకు తోడ్పడటానికి గాను' ధనాన్ని సంపాదించుమని హైందవ దృక్పథం చెబుతుంటుందనీ, ప్రజల అవసరాలను తీర్చటానికి పాలకులు తమ అవసరాలను తగ్గించుకోవాలనీ, త్యాగం చేయుమనీ హైందవ దృక్పథం ఎప్పుడూ ప్రబోధిస్తుంటుందనీఉపన్యాసకులు అన్నారు ఈ రకమైన దృక్పథాన్ని మలచిన ప్రముఖులలో బాలగంగాధరతిలక్, స్వామివివేకానంద, మహాత్మాగాంధీ గారలు చెప్పుకోదగినవారనీ ఆయనఅన్నారు.

క్రమశిక్షణ, నిగ్రహం విద్యార్థులు అలవరచుకోవాలనీ, ఆరెండూఅత్యంత విలువగల వస్తువులనీ అన్నారు.

"నాయకత్వము సంపాదించాలి, నాయకులం కావాలి అనే తహతహ, ఆతురత ఈనాడుచాలామందిలో బాగా ద్యోతకం అవుతున్నది, ఇది చాలా శుభసూచన. అనందింపదగ్గ అంశం. కాని నాయకత్వం అనేది రాణించాలి అంటే దానికోసం అత్రుతపడే వ్యక్తికి చక్కని విజ్ఞానం, శీల సంపద ఉండాలి. వీనిని మించి ఉత్సహం కావాలి. ఇవే మానవునికి పెట్టని కోటలు."

వందన సమర్పణతో సభ సమాప్తం అయింది. (స్వ.వి)

ఇండియాకు బ్రిటన్ చే 4 కోట్ల పౌండ్లఆర్థిక సహాయం

భారత ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ చర్చలు ఫలించిన ఫలితంగా

లండన్, సెప్టెంబరు 5

1959 మార్చి 31లోగా 4 కోట్ల స్టెర్లింగ్ ఆర్థిక సహాయాన్ని ఇండియాకు చేయగలమని నిన్న బ్రిటన్ ప్రకటించినది. భారత ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ బ్రిటిష్ నాయకులతో జరిపిన చర్చల అనంతరం అర్థకళాఖ ప్రకటనలో భారత దేశ ద్వితీయ ప్రణాళికా కాలంలో భారత దేశాభివృద్ధికి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలపట్ల కూడ బ్రిటన్ శ్రద్ధచూపగలదని పేర్కొనబడింది.

ఈ ప్రకటన యిటీవల ప్రపంచ బ్యాంక్ ఆధ్వర్యంలో వాషింగ్‌టన్‌లో జరిగిన చర్చల్నికూడ ప్రస్తావించినది. ఆ సమావేశములో పాల్గొన్న యితరదేశాలుకూడ బ్రిటన్‌వలె ఇండియాకు సహాయం చేయగలవనే ఆశాభావాన్ని ఈ ప్రకటన వెలిబుచ్చినది

శ్రీ మురార్జీదేశాయ్ బ్రిటన్‌పర్యటన నేటితో ముగిసింది. ఆయన అమెరికా ద్వారా కెనడాకు బయలుదేరుతున్నారు. ఇండియాకు తిరిగి వచ్చేటప్పుడు కైరోకు వెడుతారు.

మాకక్షసెషన్ కూపన్లు మరు కొన్నట్లయితే ఉత్తమమైన క్లీనింగ్‌తోబాటు ఆరోజే సర్వీస్+డిస్కౌంట్ మీకు లభిస్తాయి

ఫ్యాషన్స్ ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

ప్రకటన

గోపి (బి. ఎస్. వెంకటరమణ)

తమ న్యూ గోపి హోటల్

(వెజిటేరియన్ రెస్టారెంట్)

జనరల్ బజార్, సికింద్రాబాదు నందు నేడు సా॥ 5-30 గం॥ ప్రారంభించుచున్నామని తెలుపుటకు సంతసించుచున్నారు.

గౌరవనీయ మేయర్ శ్రీ ఎ. నారాస్వామిగారిచే ప్రారంభోత్సవము జరుపబడును.

జాతీయ ప్రణాళికా దినోత్సవం

సెప్టెంబరు 18న జరిగే వైనం

న్యూఢిల్లీ, సెప్టెం 5

దేశంలో నేడు దాదాపు800వరకు ఉన్న ప్రణాళికా చర్చా సంఘాలు సెప్టెంబర్ 28వ తేదీన జాతీయ ప్రణాళికా దినోత్సవాన్ని జరుపుతాయి.

పార్లమెంటు ద్వితీయ ప్రణాళికను ఆమోదించింది. 1956 సెప్టెంబరు 18వ తేదీన గాబట్టి సెప్టెంబరు 18నేజాతీయ ప్రణాళికా దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించడం అయింది.

నిరుడుకూడా ఇదేతేదీన ప్రణాళికా చర్చా సంఘాలు జాతీయ ప్రణాళికా దినోత్సవాన్ని జరిపాయి.

ప్లానింగ్ శాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. ఎస్. మిశ్ర సెప్టెంబరు 4వ సాయంత్రం 4 గం- 16 ని- లకు ఢిల్లీ కళాశాల ప్రణాళికా చర్చా సంఘాలకు ప్రారంభోత్సవం జరుపుతారు. అనేక కళాశాలలు చాలారోజుల పాటు ఈ ఉత్సవాలను జరపాలని ఉద్దేశిస్తున్నాయి. విడి సంస్థలుజరిపే ఉత్సవాలకు తోడు, ఢిల్లీ విశ్వ విద్యాలయం సమష్టిగా సెప్టెంబరు 18న ఉత్సవాలు జరుపుతుంది.

ఫిల్ము ప్రదర్శనలు, ప్రదర్శనలు, ముషాయిరాలు, కవిసమ్మేళనాలకుతోడు ప్రత్యేకోపన్యాసాలు, చర్చలు, గోష్ఠులు, వ్యాసరచనా పోటీలు, వక్తృత్వపు పోటీలు జరుగుతాయి. వ్యాసరచనా పోటీలలోను, వక్తృత్వపు పోటీలలోను నెగ్గినవారికి బహుమతుల క్రింద పంచిపెట్టేనిమిత్తం, ద్వితీయ ప్రణాళిక "డిలక్స్" ముద్రణలను పంపవలసిందిగా కోరుతూ సుమారు 100 ప్రణాళికా చర్చా సంఘాలు ప్లానింగు కమిషనుకు వ్రాశాయి.

ప్రణాళికా లక్ష్యాలను ముఖ్యంగా తమతమ ప్రాంతాలకు సంబంధించిన లక్ష్యాలను ఏవిధంగా నెరవేర్చ వచ్చునో, ఆ విషయమై ప్రత్యేకించి చర్చలు జరపవలసిందిగా ప్లానింగు కమిషను చర్చా సంఘాలకు సలహా యిచ్చింది. క్రిందితరగతుల విద్యార్థులు కూడా ప్రణాళికను గురించి తెలుసుకోడానికి వీలుగా వారికి సంబంధించిన సంస్థలను కూడా చర్చలలో పాల్గొన నివ్వవలసిందని చర్చాసంఘాలను కోరడమయినది. జాతీయప్రణాళికా దినోత్సవసందర్భాన చిన్న మొత్తాల పొదుపు ఉద్యమాన్ని తీవ్రతరంగా కొనసాగించవలసిందిగా కూడా సిఫార్సు చేయడం అయింది.

.....

మోటకోడూరులో ప్రభుత్వ దవాఖాన స్థాపన

భువనగిరి, సెప్టెం 5

అనువత్రి కమిటీ అధ్యక్షులు శ్రీ జి. నారాయణరెడ్డి కార్యదర్శి శ్రీ ఆర్. శ్రీనివాసరెడ్డి ప్రభృతులు ఈ క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు:

"ఆరోగ్యమే మహాభాగ్యము" అనుమాట అబాల గోపాలము ఎరిగిన విషయమే. మన గ్రామీణ నిత్య జీవితావసరములో ఆరోగ్యము ప్రధానమైనది. కాని మన పల్లె ప్రాంతములలో కనీసము ప్రాథమిక చికిత్సకు ఉపయోగపడే దవాఖానాలు లేకపోవుట శోచనీయము. రోగులను పల్లెలనుండి పట్టణాలకు కొనిపోవుట అనేకవ్యయప్రయాసలకు గురికావలసి వస్తుంది.

మన భారత ప్రభుత్వం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో రవాణారాని సౌకర్యములులేని పల్లెసీమలలోకూడా ఆరోగ్య కేంద్రాలు స్థాపించుటకు నిర్ణయించినది.

మన మోటకోడూరు ప్రాంత ప్రజలకుకూడా, ఐక్యతతో దాదాపు 20 గ్రామాలకు కేంద్రస్థానమైన పై గ్రామములో దవాఖాన స్థాపనకు దీక్ష పట్టుదలఎంతైనా అవసరము.

ఇట్టి దవాఖానాల గురించి మన ప్రజా ప్రభుత్వము కొంతడబ్బు మంజూరి చేయగలదు. ప్రభుత్వముతో పాటు మనముకూడా ఒకవంతు ఆర్థిక సహకారము అవసరమై యుంటుంది. కావున ప్రజాహిత కార్యమునకు సహకరించి ఆరోగ్య కేంద్ర స్థాపనకు కంకణ బద్ధులమై మన ప్రాంతమును ఆరోగ్య కేంద్రముగా ఆదర్శ కేంద్రముగా చేయగలరని మా విశ్వాసము.

ఈ దవాఖానలో ఒక ఎం. బి. బి-ఎస్. డాక్టరు ఒకలేడీ డాక్టరు, ఇద్దరు నర్సులు మొదలగు వారుంటారు. ఇట్టి పదవకాశమును సద్వినియోగ పరచుకొని మహదానందముతో ఆరోగ్య కేంద్రమును స్థాపించుకొందాము.

ఆకర్షణీయమైన కమిషన్

పద్ధతిమీద 1959 సం॥ మా అందమైన బొమ్మల క్యాలెండర్లకు ఆర్డర్లు స్వీకరించుటకు ఏజెంట్లు కావలెను.

వివరములకు వ్రాయండి.
Hindusthan Art Engraving Co; P. Ltd.
P. O. Box No. 10832
Calcutta- 9.

విళంబి సం॥ నిజశ్రావణ బ॥ అష్టమి
తె 4-31 రోహిణి రా 10-19
సర్వేషాం శ్రీ కృష్ణ జన్మాష్టమి
ప వ 1-34 మొ: 3-19 వరకు
తె వ. 4-15 మొ: 5-57 వరకు
(శాలివాహన శకము: 15-6-1880)
1958 సెప్టెంబరు 6 శనివారము.

విళంబి సం॥ నిజశ్రావణ బ॥ నవమి
తె 5-9 మృగశిర రా. 11-46
వర్జ్యంలేదు.
(శాలివాహన శకము: 16-6-1880)
1958 సెప్టెంబరు 7 ఆదివారము.

విళంబి సం॥ నిజశ్రావణ బ॥ దశమి
తె 4-51 ఆర్ద్ర రా 12-26 వరకు
ఉ.వ. 8-24 మొ; 10-3 వరకు
(శాలివాహన శకము; 17-6-1880)
1958 సెప్టెంబరు 8 సోమవారము.

ఆత్మ సమత్వము

"ప్రజాస్వామ్యములో ప్రతి ఒకనికి ఒక ఓటు ఇచ్చు అధికారము ఈయబడినది. సాధారణ బుద్ధికలవానికి, విశేషబుద్ధికలవానికి కూడ ఒకేఓటు ఇచ్చుటలో ఎట్టి ఔచిత్యమును కనిపించదు. ఐనదానినిమనము నిర్వివాదముగానంగీకరించితిమి. అందుకు వాస్తవమైన ఆధారము ఆత్మ యొక్క సమత్వమే."

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 సెప్టెంబర్ 6
శనివారము

తెలంగాణలో పంటల పరిస్థితి

ఈ సంవత్సరము తెలంగాణములో పంటల పరిస్థితి యేమాత్రమును సంతృప్తి కరముగా లేదు. అతివృష్టిచే అపారమైన హాని రైతుకు యీసారి కలిగినదని తెలంగాణజిల్లాలనుండి వచ్చుచున్న వార్తలు తెలుపుచున్నవి. వ్యవసాయ కార్య కలాపాలలో రైతులు నిమగ్నులై కష్టపడిపని జేయవలసిన కాలముననే, కలరా వంటి వ్యాధులు విజృంభించి, రైతును అష్ట కష్టాలపాలు గావించినవి. ఇటువంటి పరిస్థితిలో వృత్తి పనులనుసక్రమముగా నిర్వహించుకొనుట సాధ్యముకాలేదు.

తెలంగాణ ప్రాంత జిల్లాలలో విశేషించి గ్రామ ప్రదేశాలలో వ్యవసాయమే ప్రధాన జీవనాధారము. ఇతరమైన చిన్నపరిశ్రమలుగాని, కుటీర పరిశ్రమలుగాని యీజిల్లాలలో లేనందువలన వ్యవసాయము సరిగా జరిగినసందర్భాలలో రైతులకు ఇతర జీవనాధారమైన వృత్తులకు అవకాశము బొత్తిగాలేదను సత్యము అందరికి తెలిసియే యున్నది. అందుచేత పంటలు చెడిపోయిన సంవత్సరముల రైతులు గ్రాసవాసోధైన్యములకు గురియై అపారమైన బాధలను ఇబ్బందులను సంకటాలను పొందుట జరుగుచున్నది. ఒక్క సంవత్సరము నష్టము జరిగినచో, దాని ప్రభావము మరియు ఫలితాలు నాలుగైదు సంవత్సరాల వరకు నిలిచి యుండుట జరుగుచున్నది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యేర్పాటు జరిగిన తరువాత తెలంగాణ రైతుల పరిస్థితిని అభివృద్ధిపరచుటకొరకు యేమేమో జరుగ గలవనివిశాలాంధ్రోద్యమ నాయక పితామహులు చెప్పిన మాటలలో వీసమంతయును అమలుజరిగిన నిదర్శనాలు కనుపించుటలేదు. ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల మధ్య సేతువుల మని పరస్పరము ప్రశంసించుకొను నాయకవరేణ్యులు ఒక మారు తెలంగాణ ప్రజల ఆర్థికపరిస్థితిని పరికించి, వారి అభివృద్ధి కొరకు తమకర్తవ్యమును యేవిధముగా నిర్వహించవలెనో ఆత్మపరిజ్ఞాదృక్పథముతో ఆలోచించుకొనుట అవసరమై యున్నది. తెలంగాణ రైతుమీద పన్నుల భారము కూడ మిక్కిలి యెక్కువగా నున్నది. ఈభారముతోపాటు ఋణభారము తెలంగాణ రైతును పీల్చి పిప్పి జేయుచున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని ఇతరప్రాంతాలకన్న తెలంగాణలో వ్యవసాయ వృత్తిమీద భారము మిక్కిలి యెక్కువగా నున్నదని చెప్పవచ్చును.

మాకు జిల్లాలనుండి వచ్చిన వార్తల ప్రకారము పునాస పంటలు పూర్తిగా చెడిపోయిన వని తెలియుచున్నది. ఈ అతి వర్షాలవలన రబ్బీపంటలను సకాలములో వేయు అవకాశము జారిపోవుచున్నది. చెరువులు మరియు కుంటలు గండ్లుపడినందువలన వరి పంట గూడ సక్రమముగా ఫలించుట అవకాశము కనుపించుటలేదు. ఈ పరిస్థితులలో వరంగల్, ఖమ్మం, కరీంనగరము, ఆదిలాబాదు జిల్లాలలో కనీసముమూడువేలఇండ్లయినను కూలిపోయినవని వార్తలు తెలుపుచున్నవి. దీనితోపాటు చెరువులకు గండ్లుపడి, రోడ్లు తెగి పంటలు చెడిపోయి నందువలన కలిగిన నష్టము చాల యెక్కువగా నున్నదని చెప్పవచ్చును. ఉదాహరణార్థం బూరుగంపాడు తాలూకాలో పొగాకు మిరప తోటలు, తుడిచి పెట్టుకొని పోయినవనియు కదం ప్రాజెక్టు గండ్లు పడినందువలన ఆదిలాబాదు జిల్లాలలోని భానాపురం, లక్సెట్టిపేట తాలూకాలలో వేల ఎకరాల సేద్యపు భూమి మీద ఇసుక తెప్పవచ్చినదనియు వార్తలు తెలుపుచున్నవి. ఈ సారి తెలంగాణలో పంటలకు జరిగిన అపారనష్టమువలన తెలంగాణ రైతుపరిస్థితి హృదయ విదారకముగా నున్నదని చెప్పుటలో యెటువంటి అతిశయోక్తి లేదు. తెలంగాణలో సర్కారి రకము మాఫీయిచ్చి రైతులకు కావలసిన సర్వసౌకర్యాలు గావించి వారికి ఇతర విధాలుగా జీవనాధారము కలిగించ వలసిన ప్రణాళికలను సత్వరమే అమలు చేయవలసినకర్తవ్యము మరియు బాధ్యత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముమీద గలవు.

హైద్రాబాద్ చలన చిత్రాలకు ముడి ఫిలుం కొరత

అయినా సారధీ స్టూడియోలో శరవేగంతో రెండు ఫిల్ముల నిర్మాణం

హైద్రాబాద్, సెప్టెం 5

ఇటీవల హైద్రాబాద్‌లో ఒక సినీమా స్టూడియోకు ప్రారంభోత్సవం జరిగి, చలన చిత్ర నిర్మాణం కొనసాగుతున్నా యింత వరకూ హైద్రాబాద్‌లో నిర్మించబడే చిత్రాలకు ముడి ఫిలుం కోటా మంజూరి చేయబడలేదని సారధి స్టూడియో ప్రతినిధి ఒకరు నేడు మా విలేఖరికి తెలియజేశారు.

బొంబాయి, మద్రాసు మున్నగు చోట్ల ఫిల్ము నిర్మాతలకు ముడి ఫిలుం కోటా ఉంటుంది. కాని హైద్రాబాద్ నిర్మాతలకు యింకా అట్టి కోటా ఏర్పాటుచేయబడలేదు. హైద్రాబాద్ నిర్మాతలు మద్రాసు వెళ్ళినా ముడి ఫిలుం లభించడంలేదు. ఈ కారణంగా హైద్రాబాద్‌లో ఫిల్ముల నిర్మాణానికి చాల అవరోధం కల్గుతున్నదనీ, వెంటనే హైద్రాబాదు నిర్మాతలకు ముడి ఫిలుం కోటాను మంజూరిచేయాలనీ ఆ ప్రతినిధి కోరారు. లేకుంటే నిర్మాతలు చాల యిబ్బందులు పడవలసి వస్తుంది.

హైద్రాబాదులో అమీర్‌పేటలో శ్రీ రామకృష్ణ ప్రసాద్ నెలకొల్పిన సారధి స్టూడియోలో ప్రస్తుతం రెండు చిత్రాల నిర్మాణం కొనసాగుతున్నదని స్టూడియో ప్రతినిధి శ్రీ హనుమంతరావు మావి విలేఖరికి తెలియజేశారు. అందు నవశక్తి ఫిల్ము వారు తీస్తున్న చిత్రం ముప్పాతిక పూర్తయింది. శరత్ "నిర్మల" నవల ఆధారంగా తీస్తున్న ఈ చిత్రంలో జమున, సూర్యకళ, లక్ష్మీకాంతం, గిరిజ, గుమ్మడి వెంకటేశ్వరరావు, పెరుమాళ్ళు, కుటుంబరావు, రమణారెడ్డి, వంగర, హర్నాథ్ రాజు నటిస్తున్నారు. అందు హర్నాథ్‌కు యిదే తొలి చిత్రం. నవంబర్‌లో ఈ చిత్రం విడుదలవుతుందని ఆశించబడుతున్నది. ఇదే హైద్రాబాదులో నిర్మించబడిన తొలి చిత్రం కాగలదు.

సారధి వారి ప్రొడక్షన్ నెం. 2 తెలుగు, తమిళ భాషలలో నిర్మించబడుతున్నది. సావిత్రి, రాజసులోచన రెండు భాషలలోనూ నటిస్తున్నారు. సూర్యకాంతం, జగ్గయ్య, రేలంగి, ప్రభృతులు తెలుగు చిత్రంలోనూ, నంబియార్, రాజగోపాలన్, జెమినీ గణేశన్, భాగ్యం ప్రభృతులు తమిళ చిత్రంలోనూ నటిస్తున్నారు.

జర్మనీలో తయారైన అత్యుత్తమ పరికరాలతో అమర్చబడిన ఈ స్టూడియోలో ఒకే సమయంలో ఒక చిత్రం తాలూకు షూటింగ్ జరగడానికే ప్రస్తుతం అవకాశమున్నది. ఇప్పుడు నవశక్తిఫిల్ము వారు ఒక వారం, సారధివారు ఒక వారం షూటింగ్ జరుపుతున్నారు.

బయట చిత్రాల ఔట్ డోర్ షూటింగ్

ఈ చిత్రాల నిర్మాణంగాక బొంబాయి, మద్రాసు నిర్మాతలు కొందరు సారధి స్టూడియో పరికరాలతో హైద్రాబాదులో ఔట్‌డోర్ షూటింగ్ జరుపుతున్నారు. గత నెల 15 వ తేదీనుండి 19 వరకూ ఒక బొంబాయి చిత్రం తాలూకు ఔట్‌డోర్ షూటింగ్ హైద్రాబాదులో జరిగింది. అందు క్షీమాలానిస్తా, ప్రదీప్‌కుమార్ ప్రభృతులు పాల్గొన్నారు.

మద్రాసులోని రిపబ్లికన్ ప్రొడక్షన్స్‌వారి "పెళ్ళి సందడి" చిత్రం తాలుకు ఔట్‌డోర్ షూటింగ్ సెప్టెంబర్ 11 నుండి 14 వరకూ హైద్రాబాదులో జరుగుతుంది. అందు నాగేశ్వరరావు, అంజలీదేవి, ఇ. వి. సరోజ ప్రభృతులు పాల్గొంటారు. బొంబాయి నవకేతనావారి "కళాపాడ" చిత్రం ఔట్ డోర్ షూటింగ్ సెప్టెంబర్ 22 నుండి 24 వరకూ హైద్రాబాదులో జరుగుతుంది. మధుబాల, దేవానంద్ ప్రభృతులు పాల్గొంటారు.

పట్టు వస్త్రాల ఎగుమతుల పెంపుదల కృషి

ముడి పట్టు సరఫరా పథకం సవరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5

పట్టు వస్త్రాల ఎగుమతి వ్యాపారులకు విదేశాలనుంచి దిగుమతి అయిన ముడి పట్టును సరసమైన ధరలకు సరఫరా చేయడానికి సవరించబడిన ఒక పథకం అమలులోకి వచ్చింది. పట్టు వస్త్రాల ఎగుమతిని పెంపొందించే నిమిత్తం కేంద్ర పట్టు వ్యవహారాల సంస్థ యీ పథకాన్ని అమలుపరుస్తున్నది.

ఈ పథకం ప్రకారం ఎగుమతి వ్యాపారులు ఎగుమతిచేసే కల్తీలేని పట్టు వస్త్రాల మొత్తం విలువలో మూడింట రెండు వంతుల నిలువగల ముడి పట్టు వారికి సప్లయి చేస్తారు. ఎగుమతి వ్యాపారులకు ముడి పట్టు కేటాయింపు అవసరాలను ప్రతి మూడు నెలలకు కేంద్ర పట్టు వ్యవహారాల సంస్థ అంచనాలు తయారు చేస్తుంది ముఖ్యమైన పట్టు ఉత్పత్తి కేంద్రాలలో యీ సంస్థ ఏజెన్సీలను ఏర్పాటుచేసి, ఎగుమతిఅయ్యే పట్టు వస్త్రాలను పరీక్షించి, వాటిలోని పట్టు యొక్క పాళ్ళను నిర్ధారణ చేయిస్తుంది.

ఎగుమతి వ్యాపారంలో లోగడ మూడు నెలలలో ఎగుమతిచేసిన పట్టు వస్త్రాలలోని పట్టుయొక్క పాలు మొత్తం ఆధారంగా తీసుకుని, ఎగుమతి వ్యాపారులకు రావలసిన ముడి పట్టును నిల్వచేసి, వ్యాపారులకు అందచేస్తారు.

ఈ పథకాన్ని యిప్పటి వరకూ పట్టు రేయను వస్త్రాల ఎగుమతుల పెంపుదల మండలి అమలుజరుపుతూ వచ్చింది. ఆ మండలివద్ద మిగిలివున్న దరఖాస్తులను యికనుంచీ కేంద్ర పట్టు వ్యవహారాల సంస్థ పరిశీలించి నిర్ణయాలు చేస్తుంది.

ప్రభుత్వ అవసరాలకు మూలికల పెంపకం

చందూలాల్ బరదారీవద్ద 0 ఎకరాలప్లాట్‌లో కృషి

హైద్రాబాద్, సెప్టెం 5

రాష్ట్రంలోని ప్రభుత్వ యునానీ మరియు ఆయుర్వేద ఆసుపత్రుల అవసరాలకు మూలికల్ని పెంచేపథకాన్ని ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ అమలుజరిపింది. దానికి తొలుత రు. 20,000 ఖర్చు అయింది. ఆ తరువాత రు. 10,000 చొప్పున ఖర్చవుతున్నది.

చందూలాల్ బరదారీ వద్ద ఒక పదెకరాల భూమినికొని మూలికల్ని పెంచుతున్నారు.

దానికి అవసరమైన కార్యాలయాలు, సిబ్బందికి రు. 30,000 ఖర్చుతో ఈ సంవత్సరాంతంలోగా భవనాలు నిర్మించబడుతాయి.

ఈ మూలికల్ని పెంచే క్షేత్రానికి సూపరింటెండెంట్‌గాహకీంయూసుఫ్ హుసేన్‌ఖాన్ నియమించబడినారు

ఈ పథకం యింకా ఎక్కువ ఫలితాల్ని యివ్వాలంటే యితర రాష్ట్రాల మూలికల అవసరాల్ని కూడ తీర్చడానికిగాను దీన్ని విస్తరించవలసి ఉంది.

.....

ప్రెసిడెంట్ నాసర్‌తో హామర్షెల్డు చర్చలు

నేడే జెరూసలంకు ప్రయాణం

కైరో, సెప్టెం 5

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి దాగ్ హామర్షెల్డు గత రాత్రి ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు కర్నల్ నాసర్‌తో విందు గుడిచి కొంతసేపు చర్చలు జరిపారు. విదేశాంగ మంత్రి జనరల్ ఫౌజితోకూడ చర్చలు జరిపారు.

హామర్షెల్డు శనివారంనాడు కైరో నుండి జెరూసలంకు బయలుదేరి వెళ్ళి, ఆదివారం బాగ్దాద్ చేరుకొంటారనీ, ఆతరువాత జీరుట్, అమ్మన్‌లలో పర్యటించి తిరిగి న్యూయార్క్ వెళ్లేలోగా మరోసారి కైరో వస్తారని తెలుస్తున్నది.

.....

స్వామీ రామచంద్రవీర్ పరిస్థితి ఆందోళన కరం

హైద్రాబాద్, సెప్టెం 5

గోవధను నిషేధించాలని కోరుతూ నిరాహార దీక్ష బూనిన రాజస్థాన్ సంఘసేవకుడు స్వామీ రామచంద్రవీర్ దీక్షను ప్రారంభించి నేటికి 32వ రోజు-ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉంది ఆయన రోజుకు ఒక పౌను బరువును కోల్పోతున్నారు.

జనవరిలో భారత రోడ్ల మహాసభ

హైద్రాబాద్‌లో జరిగే వైనం

హైద్రాబాద్, సెప్టెం 5

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆహ్వానంపై భారత రోడ్ల కాంగ్రెసు 29వ మహాసభ 1959 జనవరి మొదటి వారములో హైద్రాబాద్‌లో జరుగుతుంది

భారతదేశ మంతటి నుండి వందలాది ఇంజనీర్లు- రోడ్లు, వంతెనల నిర్మాణంలో పనిచేసే ప్రభుత్వ మరియు ప్రయివేటు ఇంజనీర్లు- వచ్చి ఈ మహాసభలో పాల్గొంటారు.

ఈ రోడ్లమహాసభ హైద్రాబాద్‌లో అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం జరిగేరోజునే జరుగుతుంది గనుక ఈ సందర్భంలో ఒక ఇంజనీరింగు ప్రదర్శనం కూడ ఏర్పాటు చేయబడుతుంది.

భారత తంతి, తపాలాశాఖ

హైద్రాబాద్ సర్కిల్‌లో దిగువ రిక్రూటింగ్ యూనిట్ల యందు క్లరికల్ మరియు సంబంధించిన వర్గములకు మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్షలో (1) ఇంగ్లీషు. (2) జాగ్రఫి, (3) లెక్కలు లేక అర్థమెట్రిక్, (4) హిందీ ప్రాంతీయభాష లేక సంస్కృతము, హిందీ లేక ప్రాంతీయ భాషను పరీక్షలో తీసుకొననియెడల సంస్కృతములో పొందిన మార్కులను బట్టి రిక్రూట్‌మెంటు చేసుకోబడును.

(2) వేతనపుస్కేలు రు. 60-4-120 ఇ. బి 5-170 మామూలు అలవెన్సులుకలిపి.

(3) 1-7-1958 కి టెలిగ్రాఫిస్టుల వయస్సు 17 సంవత్సరములకు తక్కువ లేకను 24 సం॥ మించకుండగను మరియు ఇతరవర్గముల వారికి 18 సం॥ తక్కువలేకయు, 24 సం॥ మించకుండా యుండవలెను కొన్నివర్గముల వ్యక్తులకు మరియు నిమ్నతరగతులు, కొండజాతులవారికి ఎక్కువ వయస్సు పరిమితి సడలింపబడును.

(4) పదవికొఱకు ప్రయత్నించునట్టి పురుష/స్త్రీ అభ్యర్థులు నిర్ణీత ఫారములో దరఖాస్తు రిక్రూటింగ్ యూనిట్ అధికారికి పంపవలెను. దరఖాస్తులుపంపు సూచనలతోసహా నిర్ణీత దరఖాస్తు ఫారములు రు. 1/- (నిమ్నతరగతి, కొండజాతులవారు 4 అణాలు మాత్రమే) ఇండియన్ పోస్టల్ ఆర్డర్, లేక మనియార్డరుద్వారా రిక్రూటింగ్ అధికారికిగాని లేక పోస్టాఫీసులోగాని చెల్లించేయెడల నిమ్నతరగతి కొండజాతుల వారి విషయములో డబ్బు డిపాజిట్ రసీదు అందజేసేయెడల రిక్రూటింగ్ యూనిట్ అధికారినుండి పొందవచ్చును. ఈ డబ్బు వాపసు ఇవ్వబడదు. నిర్ణీతఫారములో దరఖాస్తుపూర్తిచేసి అవసరమయిన డాక్యుమెంట్లతో దరఖాస్తును రిక్రూటింగ్‌యూనిట్ అధికారికి 30-9-1958 లోపు అందుతట్లు పంపవలెను. నిర్ణయించిన తేదీ తరువాత వచ్చు దరఖాస్తులు అంగీకరించబడవు

రిక్రూటింగ్ యూనిట్ల అధికారులు	పదవుల వర్గములు	గుర్తింపబడిన ప్రాంతీయభాష భాషలు.	ఖాళీలఅంచనా సంఖ్య మొత్తము	నిమ్నతరగతి	కొండజాతి
1 డైరెక్టర్ పోస్ట్ & టెలిగ్రాఫ్స్ హైద్రాబాద్-(దక్కన్)	(1) గుమస్తాలు డి.ఎల్.ఒ. హైద్రాబాద్.	తెలుగు కన్నడ మరాఠి ఉరుదు	3	1	1
	(2) గుమస్తాలు డి. టి. వి. హైద్రాబాద్.	-o-	6	1	-
	(3) టెలిగ్రాఫిస్టు	-o-	12	2	1
	(4) గుమస్తాలు జి. టి. ఒ. సికింద్రాబాద్.	-o-	2	1	0
2. సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, హైద్రాబాద్.	గుమస్తాలు	-o-	20	7	5
3. డివిజనల్ ఇంజనీర్ టెలిగ్రాఫ్స్ హైద్రాబాద్	(1) గుమస్తాలు	-o-	1	-	-
	(2) టెలిఫోన్ ఆపరేటర్స్	-o-	19	6	4
4 డివిజనల్ ఇంజనీర్, ఫోన్స్ హైద్రాబాద్	(1) గుమస్తాలు	-o-	10	3	2
	(2) టెలిఫోన్ ఆపరేటర్లు	-o-	30	6	3
5. సూపరింటెండెంట్; ఆర్.ఎమ్.ఎస్. "జి" డివిజన్ హైద్రాబాద్.	పార్టర్లు	-o-	8	3	1
6. సూపరింటెండెంట్: పోస్టాఫీసెస్ ఔరంగాబాద్	గుమస్తాలు	మరాఠి	16	6	2
7. సూపరింటెండెంట్: పోస్టాఫీసెస్ బిదర్	గుమస్తాలు	కన్నడ/మరాఠి	16	3	3
8. సూపరింటెండెంట్: పోస్టాఫీసెస్ గుల్బర్గా	గుమస్తాలు	కన్నడ	6	1	1
9 సూపరింటెండెంట్: పోస్టాఫీసెస్ మహబూబ్‌నగర్	గుమస్తాలు	తెలుగు/ఉరుదు	16	3	1
10. సూపరింటెండెంట్: పోస్టాఫీసెస్ నిజామాబాద్	గుమస్తాలు	"	17	4	1
11. సూపరింటెండెంట్: పోస్టాఫీసెస్ వరంగల్	గుమస్తాలు	"	8	2	1

టెలిగ్రాఫిస్టు వర్గములో 3 పదవులు, ఆంగ్లోఇండియన్స్‌కు రిజర్వుచేయబడినవి.

డైరెక్టర్ పోస్టు అండ్ టెలిగ్రాఫ్స్, హైద్రాబాద్ సర్కిల్.

ఇండియాతో యుద్ధం తప్పదని మహ్మదలీ

పాక్ పట్ల ఇండియా శత్రుభావం వహించినదని మాజీ ప్రధాని అభిప్రాయం

న్యూఢిల్లీ, సెప్టెం 5

పాకిస్తాన్ మాజీప్రధానమంత్రి చౌదరి మహ్మద్ అలీ పాకిస్తాన్ జాతీయ శాసనసభలో విదేశాంగ విధాన చర్చలో పాల్గొంటూ భారతదేశంలో శ్రీ నెహ్రూ అధికారంలో ఉన్నంతకాలం ఇండియా- పాకిస్తాన్‌లమధ్య యుద్ధప్రమాదం తగ్గదన్నారు. ఇండియాతో యుద్ధంతప్పేది కాదని ఆయనన్నారు.

జాతీయ శాసన సభలోని నిజామే-ఇస్లాంపార్టీకి నాయకుడైన మహ్మదలీ "ఈ దేశం ఎన్నడూ పతనంకాదు. ఒకవేళ నాశనమయితే ఇండియా కూడ పూర్తిగా నాశనమయ్యేటట్లు చూస్తాం" అని అన్నాడు

ప్రధానుల సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లీ వెడుతున్న ప్రధాని ఫిరోజ్‌ఖాన్ నూన్‌కు ఒక హెచ్చరిక చేస్తూ నెహ్రూ యింతవరకూ కాశ్మీర్ సమస్య పరిష్కారానికిగాని, కాలువనీటి వివాదం పరిష్కారానికిగాని న్యాయమైన ఎట్టి సూచననూ ఆమోదించ లేదని అన్నారు. ఇండియాకు అనుగుణంగా లేని ఎట్టి సూచననూ నెహ్రూ ఆమోదించరని ఆయనన్నాడు.

భారతదేశం పాకిస్తాన్‌పట్ల శత్రుభావాన్ని కలిగి ఉన్నదని ఆయనన్నాడు. పాకిస్తాన్‌ను ఆక్రమించుకోవాలని ఇండియా కుట్ర పన్నుతున్నదనికూడ ఆతడు ఆరోపించాడు.

రాష్ట్రంలో 3 చోట్ల పట్టు పరిశ్రమ క్షేత్రాలు

నెలకొల్పాలని పారిశ్రామిక శాఖ నిర్ణయం

హైద్రాబాద్, సెప్టెంబర్ 5

అరకు లోయలోని 100 ఎకరాల ప్లాట్‌లో పట్టు పురుగుల పరిశ్రమకు ఒక క్షేత్రాన్ని అభివృద్ధి పరచాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ నిర్ణయించినది. రాష్ట్రంలోని వివిధ సిల్కు ఉత్పత్తి కేంద్రాలలో సుమారు 500 ఎకరాల భూమిలో మల్బరీ చెట్ల సేద్యానికి ప్రభుత్వం పూనుకొన్నది

హిందూపురం, పలమనేరు, చింతలపూడి ప్రాంతాలలో మూడు పట్టు పరిశ్రమ కేంద్రాల్ని నెలకొల్పాలని సంకల్పించ బడింది. ఇక్కడ తయారైన పట్టు ధర్మవరం ఆర్మూరు, సిద్దిపేట, పెద్దాపురం మున్నగు సిల్కు నేత కేంద్రాలలో వినియోగించబడును.

...—

రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు సెప్టెంబరు 8 వ తేదీ సా. 3 గం. లకు కార్లో వరంగల్లుకు బైలుదేరుతారు. తిరిగి 7వ తేదీ రాత్రికివారు హైద్రాబాదు చేరుతారు.

సెప్టెంబరు 8 వ తేదీ సా. 4 గంటలకు రైల్లో తిరిగి సామర్లకోటకు బైలుదేరుతారు. కాకినాడ, అమలాపురం, రాజమండ్రి ప్రాంతాలు సందర్శించి 14 వ తేదీ ఉ. 6-25 గంటలకు హైద్రాబాద్ చేరుతారు.

...—

ఫార్మోజాపై దాడిజరిగితే అమెరికా జోక్యంతప్పదు

డల్లెస్‌తో చర్చల అనంతరం కమ్యూనిస్టు చైనాకు ఐసెనుహోవర్ హెచ్చరిక

న్యూపోర్టు, సెప్టెం 5

కమ్యూనిస్టు చైనా గనుక దానితీరంలోగల క్విమోయ్, మట్సూ తదితర దీవుల్ని ఆక్రమించుకొంటే అమెరికా జోక్యం కలిగించుకొని తీరుతుందని ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ నిన్న హెచ్చరించారని విదేశాంగమంత్రి డల్లెస్ అన్నారు.

డల్లెస్‌తో చర్చల అనంతరం ఐసెన్‌హోవర్ ఈ ప్రకటన చేశారు. "క్విమోయ్, మట్సు దీవుల్ని చైనా ఆక్రమించుకొంటే ఫార్మోజాకు ప్రమాదం కలుగుతుంది. అంటే అమెరికాకుకూడ ప్రమాదం ఏర్పడుతుందన్నమాట. దీనిని ఐసెన్‌హోవర్ సహించరు" అని డల్లెస్ అన్నారు.

నేడే చూడండి.

జబరుహా వారి *రాజనందిని*

డా॥ ఎన్. టి. రామారావు, అంజలి, రేలంగి, గుమ్మడి.

డైరెక్షన్ :— వేదాంతం రాఘవయ్య.

రాహత్ మహల్ & రంజిత్
ముషీరాబాద్. రాయ్‌చూర్.

నేడు 3 ఆటలు :— 2-30; 6-0; 9-30 గం॥

(CIMA) శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్.

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథచక్రవర్తి

7-9-1958 ఆదివారమునుంచి 13-9-1958 శనివారము వరకు

గ్రహగతి:- మేషములో కేతువు. వృషభములో బుధుడు. సింహములో రవి, బుధ, శుక్రులు- తులలో గురు, రాహువులు- వృశ్చికములో శని- వృషభ, మిథున, కర్కాటక, సింహ రాసులలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈవారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని దరిద్రదశ, దుఃఖము, చిత్తచాంచల్యము, విడువని వ్యయము, ద్విగుణీకృతభీతి మోపు అవుతవి. 8, 9 తేదీలు మంచివి. అశ్విని- మనస్సుకు అధైర్యము, 11 ఇష్టమిత్రగోష్ఠి, శరీరపీడ. భరణి - మనోవిభ్రాంతి 7 ఇష్టమిత్రగోష్ఠి, ధనవ్యయము 11 బంధుదర్శనము నీటికి సంబంధించిన వస్తులాభము. కృత్తిక - నాటకాది చిత్రవిచిత్రములయందు ఆసక్తి, 7 బంధుదర్శనము, ధనమిక్కచ్చి 12 ఇష్టమిత్రగోష్ఠి, మృదుమధురపదార్థ భక్షణము.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు,

రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈ వారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. శుభయోగము ఇనుమిక్కిలిగా ఉంటుంది. కాని దండుగలు, ఖేదము, లోకులదృష్టిలో చులకనయగుట. దుఃఖము, క్లేశము సంప్రాప్తమవుతవి. 10, 11 తేదీలు మంచివి. రోహిణి- యత్నకార్యదీక్ష, 8 ఇష్టమిత్రగోష్ఠి, కామచింత. 12 బంధుదర్శనము, జ్యోతిష విద్యాప్రవంగము, ఇష్టమిత్రగోష్ఠి స్త్రీనల్లావము మృగశిర - యత్నీకృత కార్యసాధనము, 8 బంధుదర్శనము, పుణ్యకర్మాచరణ. 12 బంధుదర్శనము, శుభవార్తలను వినుట. 13 ఇష్టమిత్రగోష్ఠి, స్వేచ్ఛావిహారము.

మిథునం:

మృగశిర 3,4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. ద్విగుణీకృత సంపద్యోగము. త్రిగుణీకృత సౌఖ్యము సమకూరుతవి. కాని విడువని వ్యయము, హాని, సంతాపము సంప్రాప్తమవుతవి 12, 13 తేదీలు మంచివి. ఆర్ద్ర- సంగీత సాహిత్య సరసనల్లావములయందు ఆసక్తి, 9 ఇష్టమిత్రగోష్ఠి, ఉత్సాహము. 13 బంధుదర్శనము, ధనలాభము, ఇష్టమిత్రగోష్ఠి, వినోదక్రీడాసక్తి. పునర్వసు- సాధుజన సందర్శనము 9 బంధుదర్శనము, అమితాహార భక్షణము. 13 బంధుదర్శనము, ధనలాభము.

కర్కాటకము:

పునర్వసు 4 వ పాదము,

పుష్యమి, ఆశ్లేష.

ఈ వారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. జయప్రదమైన కాలము. అదృష్టము కలసివస్తుంది, లాభము అవిచ్ఛిన్నముగాఉంటుంది. కాని ఎడతెగని వ్యయము, భయము, కలహము, పీడ సంప్రాప్తమవుతవి. పుష్యమి- ఆకస్మిక ధన వ్యయము, 10 ఇష్టమిత్రగోష్ఠి, బుద్ధకము. ఆశ్లేష - కించిద్ధనలాభము, 10బంధుదర్శనము, భోజనమువల్ల నీరసము.

సింహం:

మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. సౌఖ్యము ఎడతెగకుండా ఉంటుంది. కాని అనారోగ్యంకూడా ఉంటూనే ఉంటుంది. ఆపద, నిర్బంధపరిస్థితి, స్థాన చలనము, కలహము, ధననష్టము సంభవించగలవు. 7వ తేదీ మంచిది. మఖ- రాజకీయ వ్యవహారభీతి. 11 ఇష్టమిత్రగోష్ఠి, చోరభీతి. పుబ్బ- రాజకీయవ్యవహారఆటంకము. 7 ఇష్టమిత్రగోష్ఠి, వింత వార్తలను వినుట, 11 బంధుదర్శనము, నత్కీర్తి శ్రవణము. ఉత్తర- మిత్రజనవశకార్యానుకూలత. 7 బంధుదర్శనము, ధన వ్యవహారములో ఆలోచన 12 ఇష్టమిత్రగోష్ఠి, నిర్మల మనస్సు.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు,

హస్త, చిత్త 1,2 పాదములు.

ఈవారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. ఐశ్వర్య ప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగాఉంటుంది. సంపద్యోగము ఎడతెగకుండా ఉంటుంది. కాని కలహము, హాని, అనారోగ్యము, ఇనుమడించిన వ్యయము సంభవించగలవు. 8,9 తేదీలు మంచివి. హస్త- నష్టధనప్రాప్తి, 8 ఇష్టమిత్రగోష్ఠి, అన్యసహాయాపేక్ష. 12 బంధుదర్శనము, వర్తకజన స్నేహము, ఇష్టమిత్రగోష్ఠి, యత్నీకృత కార్యసాధనము. చిత్త- మిత్రజన సహాయము, 8 బంధుదర్శనము, ధనలాభము, 12 బంధుదర్శనము, లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట. 13 ఇష్టమిత్రగోష్ఠి, కేళీవిలాసము.

తుల:

చిత్త 3,4 పాదములు,

స్వాతి, విశాఖ 1,2, 3 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. సంతోషము ఇనుమడించియుంటుం ఆరోగ్యము మేలుగాది ఉంటుంది. కాని హాని, ముప్పిరిగొన్న భయము-త్రిపుట సంప్రాప్తమవుతవి. 10, 11 తేదీలు మంచివి. స్వాతి- నూతన కార్యనిర్మాణము, 9 ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము. 13 బంధుదర్శనము, మానసోల్లాసము, ఇష్టమిత్రగోష్ఠి, కేళీ- లోలత్వము. విశాఖ- స్వప్రజ్ఞా కార్యాలోచనము, 9 బంధుదర్శనము, అప్రియవార్తా శ్రవణము, 13 బంధుదర్శనము, సంగీత సరసనల్లాపములు.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము,

అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. శత్రువులు నశించిపోతారు. కార్యములు జయప్రదముగా నెరవేరుతవి. కాని అవమానము, దుఃఖము, కలహము, ఆపద, హాని సంప్రాప్తమవుతవి. 12, 13 తేదీలు మంచివి. అనూరాధ-వంచకులైన మిత్రులవల్ల మోసము, 10 ఇష్టమిత్రగోష్ఠి, మనోవైకల్యము. జ్యేష్ఠ - విచిత్రవస్తులాభము, 10 బంధుదర్శనము, అనవసర ప్రసంగములు.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ

1 పాదము.

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. లాభము త్రిగుణీకృతముగాఉంటుంది. స్త్రీలాభము ఒనగూడుతుంది. కాని దరిద్రదశ, శోకము, కార్యవిఘ్నము, క్లేశము సంప్రాప్తమవుతవి. 2, 8, 9 తేదీలు మంచివి. మూల- యత్నీకృత కార్యాలన్యము. 11 ఇష్టమిత్రగోష్ఠి, మందవ్యవహారములు. పూర్వాషాఢ- ధన విషయమై ప్రయత్నము. 7 ఇష్టమిత్రగోష్ఠి, అరణ్యవస్తుప్రాప్తి. 11 బంధుదర్శనము, దూరవార్తా శ్రవణము. ఉత్తరాషాఢ- రాజకీయ వ్యవహార జయము. 7 బంధుదర్శనము, ధన విషయమై ప్రయత్నము. 12 ఇష్టమిత్రగోష్ఠి, ప్రియవస్త్రధారణ.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు,

శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈవారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగాఉంటుంది. కాని ఆరోగ్యము బాగుండదు ధనము నష్టమౌతుంది. విరోధము, భీతి, హాని, వైకల్యము సంప్రాప్తమవుతవి. 12, 13 తేదీలు తప్పతక్కిన అన్ని రోజులూ మంచివే. శ్రవణం- రాజకీయ వ్యవహారజయము, ఇష్టమిత్రగోష్ఠి, సాహసకార్యాచరణము. 12 బంధుదర్శనము, నాట్యసందర్శనము. ఇష్టమిత్రగోష్ఠి, శుభవార్తా ప్రసంగము. ధనిష్ఠ - మహామహుల మైత్రి. 8 బంధుదర్శనము, ధన లాభము. 12 బంధుదర్శనము, విద్వద్గోష్ఠి 13 ఇష్టమిత్రగోష్ఠి, స్త్రీ సౌఖ్యము.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం, పూర్వా భాద్ర 1, 2,3 పాదములు.

ఈ వారము నష్టముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతాన యోగక్షేమములు మేలుగా ఉంటవి. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని వ్యసనము, క్లేశము, అనారోగ్యము, సంతాపము, వైరము మోపుఅవుతవి. 10, 11, 12, 13 తేదీలు మంచివి. శతభిషం- స్వాధికారాభివృద్ధి, 9ఇష్టమిత్రగోష్ఠి శుభదైన వస్త్రధారణ. 13 బంధుదర్శనముధనలాభము, ఇష్టమిత్రగోష్ఠి చిత్రవస్త్రధారణ. పూర్వాభాద్ర- ప్రయత్నముతో కార్యసాధనము. 9 బంధుదర్శనము కలసి వచ్చిన పని చేయుట. 13 బంధుదర్శనము, ధన లాభము.

మీనం:

పూర్వాభాద్ర 4వ పాదము,

ఉత్తరాభాద్ర, రేవతి.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. ఆభరణ ప్రాప్తియుండగలదు శత్రువులు నశించిపోతారు. కాని హాని, క్లేశము, పొరబాటులు, కుటుంబ అరిష్టము సంప్రాప్తమవుతవి. 12, 13 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర- అకారణ శత్రుత్వము. 10 ఇష్టమిత్రగోష్ఠి అధిక వ్యయము. రేవతి- ఆత్మబంధు సైష్యము, 10 బంధుదర్శనము పృథాశ్రమ.

ప్రీ ఖా పిక్చర్స్

ఆత్మబంధువు

తా; అంజలి, నాగేశ్వరరావు రేలంగి.

రీగల్ - హైదరాబాద్.

మరియు రామాటాకీస్- వరంగల్. అశోక్- నిజామాబాద్

6 వ విజయవంతమైన వారం

శ్రీ ప్రొడక్షన్స్

మంచి మనసుకు మంచి రోజులు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, రమణమూర్తి, గిరిజ. రాజసులోచన.

సాగర్ హైదరాబాదు. రాజేశ్వర్ సికిందరాబాదు.

నేడు 3 ఆటలు :- 2-30; 6-30; 9-30 గం॥

మార్కండేయ వరంగల్. రమేష్ నిజామాబాద్. రాజశ్రీ పిక్చర్స్. (C1MA)

నేటి రాత్రి నేటి రాత్రి

సున్నీ ఆర్ట్ ప్రొడక్షన్స్

మాలిక్

తా॥ సురయ్య, తలత్ మహమూద్, జీవన్, రూప్ మాల, కుమార్, లలితాపావర్, ముక్రి, పారో, బద్రిప్రసాద్, రాధాకృష్ణ.

నిర్మాత: నౌషాద్. దర్శకత్వం: ఎస్. ఎం. యూసఫ్. సంగీతం: గులాం మహమ్మద్.

-: ఒకే పర్యాయం :-

దిల్ షాద్ హైదరాబాద్. & అలంకార్ సికిందరాబాద్.

ఆటల సమయములు :- 3-30, 6-30 మరియు 9-30.

(Trupix) కపూర్ చంద్ బ్రదర్స్ (బెంగుళూరు) విడుదల.



కోతి బావరు బండ్ల వాళ్లు

హీరో టాంక్ కృష్ణ

దుష్ఠబొల్లి

సమస్త చర్మవ్యాధులు

మేహపొడ, స్పర్శజ్ఞానము లేని మచ్చలు, సెగ సవాయి మొదలగు సుఖవ్యాధులు, ఇంద్రియస్కలనము, స్వప్నదోషము, స్త్రీల ఋతుదోషములు మూర్ఛ, మూర్ఛాళంభ, అజీర్ణము, మొండి దగ్గులు మొదలగు సమస్త వ్యాధులకు అమోఘమైన చికిత్స. 1920లో స్థాపింపబడి 38 సంవత్సరముల నుండి ఏకఘాటిగా సేవచేయుచున్న ఏకైక కంపెనీ రెడ్డి అండ్ కో.' యని తెలుసుకొండి, ఇతర నకిలీ కంపెనీలుచూచి మోసపోకండి మాబొప్పధములనే సేవించి శాశ్వత ఆరోగ్యమును బడయండి, మీ ప్రాణములతో జూదమాడకండి. నేడే మా క్యాటలాగు కొరకు వ్రాసి తెప్పించుకొండి, క్యాటలాగు సలహా ఉచితం.

రెడ్డిఅండ్కో.' [రిజిస్టర్డు]

గోపాలపురం తూర్పుగోదావరి జిల్లా

(ఆంధ్ర ప్రదేశ్)

బ్రాంచి ఆఫీస్: 3560 కింగ్స్‌వే, సికిందరాబాద్.

రంగూన్ టేక్‌వుడ్ కొనువారికి శుభవార్త

పెద్ద మొత్తములో రంగూన్ టేక్ వుడ్ దూలములు మరియు దేవిడీలనుండి విప్పబడిన రాళ్లు మరియు ఇతర నిర్మాణాత్మకమైన సామగ్రి, తలుపులు, కిటికీలు, జింక్ షీట్లు, ఇనుప దూలములు, గర్డర్లు, పెంకులు, ఫర్నిచర్, క్రాకరి, డ్యూరీలు, ఆటవస్తువు, సైకిళ్ళు, వేలాది గృహోపకరణ వస్తువులు దివాన్ దేవిడివద్ద 1958 సెప్టెంబరు 7 వ తేదీ ఆదివారం ఉ॥ 10-00 గంటలకు బహిరంగ వేలము వేయబడును.

జె. మూసా అండ్ సన్స్.

ఆక్షనీర్స్: ఫోన్ 5111.

A. B. C. బ్రాండ్ స్టెయిన్‌లెస్ స్టీల్ & బ్రాస్ పాత్రలు.

మిక్కిలి సరసమైన ధరలు: హోల్ సేల్ ధరలకు

వెంటనే వ్రాయండి.

ఏసియన్ బైసికిల్ కాంపొనెంట్స్

స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు తయారు చేయువారు

161, యరవాడ- పూనా.

ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

ప్రకటన

ఇందుమూలముగా ప్రకటించుట ఏమనగా, నిజాం సుగర్ ఫ్యాక్టరీ యొక్క ఇరువదియవ సాధారణ సర్వసభ్య సమావేశం 1958 సెప్టెంబరు 29వ తేదీ సోమవారంనాడు మధ్యాహ్నం 3 గంటలకు మసరత్ మంజిల్, అబిడ్ రోడ్, హైదరాబాదులోనున్న కంపెనీ రిజిష్టర్డు కార్యాలయంలో క్రింది కార్యక్రమాన్ని వ్యవహరించుటకు జరుగును.

1. 1958 మార్చి 26వ తేదీ బుధవారంనాడు జరిగిన కంపెనీ అసాధారణ సర్వసభ్య సమావేశపు మినిట్స్‌ను చదువుట

2. 1957 సం॥ జూన్ 30 వ తేదీతో అంతమైన సంవత్సరపు డైరెక్టర్ల రిపోర్టును, ఆడిట్ చేయబడిన ఎకౌంట్ల స్టేట్‌మెంట్లను స్వీకరించి ఎడాప్టు చేయుట.

3. డివిడెండ్ ప్రకటనను ఆమోదించుట.

4. కంపెనీ ఎసోసియేషన్ యొక్క ఆర్టికల్ 121 లోని క్లాజు ప్రకారం డైరెక్టర్ల పదవినుంచి విరమించే డైరెక్టర్లు (1) సర్ చూనీలాల్ భాయ్‌చంద్ మెహతా కె.టి; జె పి, (2) శ్రీ పింగళి వెంకటరామారెడ్డి (3 నాదిర్ పాలి షెనాయ్‌గార్ల స్థానే మరో డైరెక్టర్లను ఎన్నుకొనుట వారుతిరిగి ఎన్నుకోబడుటకు అర్హత ఉన్నది గనుక తిరిగి ఎన్నికకు నిలబడుచున్నారు. వారు ముగ్గురూ వరుసగా 70, 75, 77 సంవత్సరాల వయస్సును పూర్తి చేశారు, 1956 భారత కంపెనీల చట్టంలోని 281వ సెక్షనులో పేర్కొన్న ప్రకారం వీరికి వయఃపరిమితి వర్తించదని కంపెనీ సర్వసభ్య సమావేశంలో ఒక తీర్మానంలో నిర్దుష్టంగా ప్రకటించినట్లయితే వీరిని తిరిగి నియమించవచ్చును. 1956 భారతకంపెనీల చట్టం యొక్క 281వ సెక్షనులో అవసరమయినట్లుగా ప్రత్యేక నోటీసులు కంపెనీచే తీసుకొనబడినవి. మరియు సదరుచట్టము యొక్క 178వ సెక్షన్ ప్రకారం ఈ ప్రకటనకు వివరణ పట్టిక జత చేయబడినది.

(ఎ) ఈక్రింది తీర్మానాన్ని విచారించి ఉచితమని తోచినట్లయితే ప్రత్యేక తీర్మానంగా ఆమోదించుట. 1956 కంపెనీల చట్టంలోని 281 (2)వ సెక్షన్ ప్రకారం అవసరమయ్యే ప్రత్యేక నోటీసు ఈ కంపెనీకి అందజేయబడినది. మరియు కంపెనీచే వాటాదార్లకు ఇవ్వబడినవి.

"70 సంవత్సరాలు వయస్సువచ్చి, వంతులవారీగా రిటయిర్ అయ్యే సర్ చూనీలాల్ భాయ్‌చంద్ మెహతా, కె. టి. జె పి. ఇందుమూలముగా కంపెనీయొక్క డైరెక్టరుగా తిరిగి నియమితులైనారు. మరియు 1956 కంపెనీల చట్టంయొక్క 280వ సెక్షనులో పేర్కొన్న వయఃపరిమితి వీరికి వర్తించదు" అని తీర్మానించబడినది.

(బి) క్రింది తీర్మానాన్ని విచారించి ఉచితమని తోచినట్లయితే ప్రత్యేక తీర్మానంగా ఆమోదించుట 1956 భారత కంపెనీల చట్టంలోని 281 (2)వ సెక్షను ప్రకారం అవసరమయ్యే నోటీసు కంపెనీచే తీసుకొనబడినది. మరియు సదరు నోటీసు ఇందుమూలముగా కంపెనీ వాటాదార్లకు ఇవ్వబడినది.

"75 సంవత్సరాలు వయస్సువచ్చి, వంతులవారీగా రిటయిర్ అయ్యే శ్రీ పింగళి వెంకటరామారెడ్డి ఇందుమూలముగా కంపెనీయొక్కడైరెక్టరుగా తిరిగి నియమితులైనారు. మరియు 1956 కంపెనీల చట్టంయొక్క 280వ సెక్షనులో పేర్కొన్న వయఃపరిమితి వీరికి వర్తించదు" అని తీర్మానించబడినది.

(సి) క్రింది తీర్మానాన్ని విచారించి ఉచితమని తోచినట్లయితే ప్రత్యేక తీర్మానంగా ఆమోదించుట. 1956 భారత కంపెనీల చట్టంలోని 281 (2) వ సెక్షను ప్రకారం అవసరమయ్యే నోటీసు కంపెనీచే తీసుకొనబడినది. సదరు నోటీసు ఇందుమూలముగా కంపెనీ వాటాదార్లకు ఇవ్వబడినది.

"77 సంవత్సరాలు వయస్సువచ్చి వంతులవారీగా రిటయిర్ అయ్యే శ్రీ నాదిర్ పాలి షెనాయ్ ఇందుమూలముగా కంపెనీయొక్క డైరెక్టర్‌గా తిరిగి నియమితులైనారు మరియు 1956 కంపెనీ చట్టం యొక్క 280వ సెక్షన్‌లో పేర్కొన్న వయఃపరిమితి వీరికి వర్తించదు" అనితీర్మానించబడినది.

5. "దేశశ్రేయస్సు" దృష్ట్యా చేసిన చెల్లింపులకు సంబంధించి క్రింది తీర్మానాన్ని యోచించి ఒక ప్రత్యేక తీర్మానంగా ఆమోదించుట.

"దేశ శ్రేయస్సు" మరియు ఇతరమైన వాటి దృష్ట్యా కంపెనీచే ఖర్చు చేయబడిన రు. 43,596-39నయాపైసల ఖర్చు ఇందుమూలముగా ఆమోదించబడినది అని తీర్మానించబడినది.

6. 1954 జనవరి 30వ తేదీన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన 26వ నెంబరు తీర్మానానికి బదులుగా, కంపెనీచే తిరిగి ఇవ్వబడేవిరాళాలకు సంబంధించి క్రింది తీర్మానాన్ని పరిశీలించి ప్రత్యేక తీర్మానంగా ఆమోదించుట.

"349 మరియు 350వ సెక్షన్లలో పేర్కొన్న ప్రకారం నిర్ణయించబడిన విధంగా గడచిన మూడు సంవత్సరాలలో కంపెనీ ఆర్జించిన నికర లాభాలపై నూటికి 5 వంతులు చొప్పునగాని లేక రు. 25,000 కంటె అధికంగా ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా పైరెండింటిలో ఏది ఎక్కువగా ఉంటే దానిని కంపెనీ విరాళాలుగా చెల్లించవచ్చునని ఆమోదించవచ్చునని, ఆ ఆమోదం ఇందుమూలంగా ఇవ్వబడినదని తీర్మానించబడినది."

7. కన్జెక్షనరీ ఫ్యాక్టరీ నిర్మాణం హైదరాబాద్ కన్స్‌ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ నిర్వహించడానికి హైదరాబాద్ కన్స్‌ట్రక్షన్ కంపెనీతో ఈకంపెనీ 1958 జనవరి 30వ తేదీన చేసుకున్న ఒప్పందమును ఆమోదిస్తూ ప్రత్యేక తీర్మానంగా క్రింది తీర్మానాన్ని పరిశీలించి ఆమోదించుట. వాటాదార్లు తనఖీ చేసుకోడానికి సదరు ఒప్పందపు కాపీ రిజిష్టర్డు కార్యాలయంలో కార్యాలయం పనిచేసే వేళలలో లభింపగలదు.

"హైదరాబాద్ కన్స్‌ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ఏజన్సీద్వారా కన్జెక్షనరీ ఫ్యాక్టరీ నిర్మాణపు పనికి 1958 జనవరి 30వ తేదీన హైద్రాబాద్ కన్స్‌ట్రక్షన్ కంపెనీతో ఈ కంపెనీ చేసుకున్న ఒప్పందానికి ఆమోదం ఇవ్వవచ్చునని. ఆ ఆమోదం ఇందుమూలంగా ఇవ్వబడినదనీ తీర్మానించబడినది. సదరు ఒప్పందపు కాపీ చైర్‌మన్‌చే సంతకం చేయబడినది."

8. షక్కర్‌నగర్‌లో ఉన్న ఫ్యాక్టరీని విస్తృతం చేయడానికి ఫ్యాక్టరీ భవనాలను నిర్మించే పనిని నిర్వహించడానికి గవర్నమెంట్ పవర్ ఆల్కహాల్ ఫ్యాక్టరీతో కంపెనీ చేసుకున్న ఒప్పందాన్ని ఆమోదిస్తూ ప్రత్యేక తీర్మానంగా క్రింది తీర్మానాన్ని పరిశీలించి ఆమోదించుట. వాటాదార్లు తనిఖీ చేసుకోడానికి సదరు ఒప్పందపు కాపీ, రిజిష్టర్డు కార్యాలయంలో, కార్యాలయం పనిచేసే వేళలలో లభింపగలదు.

"షక్కర్‌నగర్‌లోని ఫ్యాక్టరీని విస్తృతం చేయడానికి ఫ్యాక్టరీ భవనాలను నిర్మించే పనిని నిర్వహించడానికి 1958 జూన్ 14 వ తేదీన గవర్నమెంట్ పవర్ ఆల్కహాల్ ఫ్యాక్టరీతో కంపెనీ చేసుకున్న ఒప్పందం ఇందుమూలంగా కంపెనీ ఆమోదించిదని తీర్మానించబడినది. సదరు ఒప్పందపు కాపీ చైర్‌మన్‌చే సంతకం చేయబడినది."

9 1957 సెప్టెంబరు 25 వ తేదీన సర్వసభ్య సమావేశంలో వాటాదార్లచే ఎడాప్టు చేయబడిన విధంగా కంపెనీ ఎసోసియేషన్ ఆర్టికిల్స్‌లోని 112 వ ఆర్టికిల్‌ను సవరణనుచేస్తూ, క్రింది తీర్మానాన్ని పరిశీలించి ప్రత్యేక తీర్మానంగా ఆమోదించుట.

"కంపెనీ నికర లాభాలలో డైరెక్టర్లకు అదనంగా ఇవ్వబడు పారితోషికాన్ని, ఒక డైరెక్టరుకు నూటికి 5 వంతుల చొప్పున లేక ఒక డైరెక్టరు కంటె ఎక్కువమంది డైరెక్టర్లున్నప్పుడు అందరికీ కలిపి నూటికి 10 వంతుల చొప్పున ఇవ్వబడుతున్న దానిని, ఒక డైరెక్టరుకైనా లేక ఎంతమంది డైరెక్టర్లున్నా అందరికీ నూటికి ఒకవంతు చొప్పున చేయబడిన పరిమితం ఇందుమూలముగా ఆమోదించబడినదని తీర్మానించబడినది."

10. చైర్మన్‌చే ప్రవేశపెట్టబడే ఏ ఇతర వ్యవహారాన్నయినా మాచుట

కంపెనీయొక్క ట్రాన్స్‌ఫర్ పుస్తకాలు 1958 సెప్టెంబరు 15 వ తేదీ సోమవారం నుంచి 1958 సెప్టెంబరు 29 వ తేదీ సోమవారంవరకు (రెండు రోజులు కలుపుకుని) మూసి ఉంచబడును.

"మసరత్ మంజిల్"
అబిడ్ రోడ్
హైదరాబాద్-డ
1958 సెప్టెంబరు 4

బోర్డు ఆదేశానుసారం
ఫర్ ది నిజామ్ సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
సి. దామోదరరెడ్డి
చైర్మన్

గమనిక : 1. సమావేశానికి హాజరయి ఓటు చేయడానికి అర్హత ఉన్న సభ్యుడు, తనకు బదులుగా హాజరయి ఓటు చేయడానికి ఒక ప్రతినిధిని నియమించుకోడానికి అర్హుడు. ఆ ప్రతినిధి సభ్యుడయి ఉండనవసరం లేదు.

2. సర్వసభ్య సమావేశంలో డివిడెండ్ ఆమోదించబడినట్లయితే, అది హైద్రాబాదులోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో 1958 నవంబరు 8 వ తేదీనగాని లేక అటు తర్వాతగాని ఇవ్వబడును. 1958 సెప్టెంబరు 19వ తేదీ శనివారంనాడు మూసివేయబడే కంపెనీ సభ్యుల రిజిష్టరులో ఎవరిపేర్లు ఉంటే ఆ వాటాదార్లకు డివిడెండ్ వారంట్లు పోస్టు చేయబడును.

1956 భారత కంపెనీల చట్టంలోని 173వ సెక్షను ప్రకారం అవసరమయిన వివరణ పట్టిక

(4)వ అయిటముకు:

(ఎ) కంపెనీ డైరెక్టరుగా నియమితులైనప్పటినుండి సర్ చూనీలాల్ భాయ్‌చంద్ మెహతా కె. టి; జె. పి. కంపెనీకి విలువైన సేవ చేశారు. వారి విలువైన సేవలను వినియోగించుకోడానికి కంపెనీ శ్రేయస్సు దృష్ట్యా వారిని బోర్డులో ఒకరుగా ఉంచుకోడం మంచిదిగా భావించబడుతున్నది.

(బి) కంపెనీ డైరెక్టరుగా నియమితులైన నాటినుంచి శ్రీ పింగళి వెంకటరామారెడ్డి కంపెనీకి విలువైన సేవను చేశారు. వారి విలువైనసేవలను వినియోగించుకోడానికి కంపెనీ శ్రేయస్సు దృష్ట్యా వారిని బోర్డులో ఒకరుగా ఉంచుకోవటం మంచిదిగా భావించబడుతున్నది.

(సి) కంపెనీ డైరెక్టర్‌గా నియమితులైన నాటినుంచి శ్రీ నాదిర్షా పి. షెనాయ్ కంపెనీకి విలువైన సేవ చేశారు. వారి విలువైన సేవలను వినియోగించుకోటానికి కంపెనీ శ్రేయస్సు దృష్ట్యా వారిని బోర్డులో ఒకరుగా ఉంచుకోడం మంచిదిగా భావించబడుతున్నది.

(5)వ అయిటముకు:

చాలావరకు "దేశ శ్రేయస్సు" దృష్ట్యా చేసిన ఖర్చును కలుపుకుని రు 43,596-39 నయాపైసలు కంపెనీకి ఖర్చుఅయినది. "దేశ శ్రేయస్సు" దృష్ట్యాచేసిన ఖర్చు మొత్తానికు సరియైన రశీదులు లేనందువల్ల, ఈ ఖర్చులకు వాటాదార్లు తమ ఆమోదాన్నివ్వవలసిందని కోరడమైనది.

(6)వ అయిటముకు:

ఈ తీర్మానం వాటాదార్ల పరిశీలనార్థం వారిముందు ఉంచబడినది. 1956 కంపెనీల చట్టంలోని 293 (1) (ఇ) సెక్షన్ అంశాలతో సరిపోడానికిగాను ఇదివరకటి తీర్మానాన్ని సవరించవలసిన అవశ్యకత ఉందని భావించబడినది.

(7)వ అయిటముకు:

కన్జెక్షనరీ ఫ్యాక్టరీ నిర్మాణపు పనిని నిర్వహించడానికి హైదరాబాదు కన్స్‌ట్రక్షన్ కంపెనీతో 1958 జనవరి 30 వ తేదీన ఈ కంపెనీ ఒక ఒప్పందం కుదుర్చుకున్నది. మేనేజింగ్ ఏజంట్ల ఎసోసియేట్‌తో చేసుకున్న ఒప్పందం అన్న ఇది 360వ సెక్షన్ క్రింద వస్తుంది గనుక వాటాదార్ల ఆమోదం అవసరం.

(8)వ అయిటముకు:

షక్కర్‌నగర్‌లో ఉన్న కంపెనీ ఫ్యాక్టరీని విస్తృతం చేయడానికై ఫ్యాక్టరీ భవనాలను నిర్మించే పనికిగాను 1958 జూన్ 14 వ తేదీన గవర్నమెంట్ పవర్ ఆల్కహాల్ ఫ్యాక్టరీతో ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ ఒప్పందం 360వ సెక్షను క్రింద వస్తుంది గనుక దీనికి వాటాదార్ల ఆమోదం అవసరం. నిజాం సుగర్ ఫ్యాక్టరీ లి॥ అధికారాలచే గవర్నమెంటు పవర్ ఆల్కహాల్ ఫ్యాక్టరీ కొంతభాగం మేనేజ్ చేయబడుచున్నది గనుక చేసుకున్న ఈ ఒప్పందం అత్యంత వీలైనదని భావించబడుతున్నది.

(9)వ అయిటముకు:

1957 సెప్టెంబరు 25వ తేదీన సర్వసభ్య సమావేశంలో వాటాదార్లచే ఆమోదించబడిన కంపెనీ ఎసోసియేషన్ ఆర్టికల్స్‌లోని 112వ ఆర్టికల్‌లో, నికరలాభాలలో నూటికి 5 వంతులను ఒక డైరెక్టరుకు లేక ఒక డైరెక్టరు కంటె ఎక్కువమంది ఉన్నప్పుడు అందరికీ కలిపి నూటికి 10 వంతులుచొప్పున అదనపు పారితోషికాన్ని చెల్లించడానికి ఏర్పాటు చేయబడినది. కాని దీనికు కేంద్రప్రభుత్వం అంగీకరించలేదు. 1956 కంపెనీల చట్టం యొక్క 309 లోని (4)వ సబ్ సెక్షను ప్రకారం ఈ అదనపు పారితోషికాన్ని నూటికి ఒక వంతు చొప్పున పరిమితం చేయమని కేంద్రప్రభుత్వం ఆదేశించినది అందుచేత, వాటాదార్ల ముందుంచబడిన తీర్మానం ఆమోదించవలసిన అవసరం ఏర్పడినది.

సెంట్రల్ రైల్వే-టెండరు నోటీసు

మెయింటెనెన్స్‌కు, చిన్న చిన్న మరమ్మతులకు, సామాన్లను సప్లయిచేయడానికి: ఒక్కొక్కపనికి రు. 50,000 వరకున్ను (ఐటము 1 నుంచి 11 వరకు) మరియు రు. 25,000 వరకున్ను (ఐటము 12 నుంచి 16 వరకు) ఖర్చయ్యే పనులకు, 1-10-1958 నుంచి 30-9-1959 వరకు, అన్యువల్ కెక్సన్ కంట్రాక్టులకై దిగువ సెక్షన్లకు వాటికెదురుగా వ్రాయబడిన తేదీ లోపున, నిర్ణీత ఫారములపై టెండర్లు కోరబడుచున్నవి.

	పని యొక్క రమారమి విలువ	బయానా మొత్తం	టెండర్లను తీసుకొనుటకు తేదీ, సమయం
ఈస్టరన్ డివిజన్	రు.	రు.	
1. కాజీపేట కలుపుకుని, సికిందరాబాద్ లాలాగూడ మధ్య భవనాలు గాకుండా, సికిందరాబాద్ నుంచి కాజీపేట వరకు	1,80,000/-	9,000/-	15-9-58 తేదీన మధ్యాహ్నం 1-00 గంటవరకు
2. కాజీపేట, డోర్నకల్‌లను మినహాయించి, కాజీపేటనుంచి డోర్నకల్ మరియు సింగరేణికాలరీస్ నుంచి భద్రాచలంరోడ్ వరకు	1,20,000/-	6,000/-	
3. బెజవాడ మినహాయించి డోర్నకల్ నుంచి బెజవాడ వరకు	1,80,000/-	9,000/-	
4. కాజీపేట మినహాయించి బెల్లంపల్లి కలుపుకుని కాజీపేట నుంచి బెల్లంపల్లి వరకు	1,70,000/-	8,500/-	
5. బెల్లంపల్లి, బలార్‌షాలను మినహాయించి బెల్లంపల్లినుంచి బలార్ షా వరకు	1,50,000/-	7,500-/	
వెస్టరన్ డివిజన్			
6. సికింద్రాబాద్ మినహా (భవనాలు మాత్రమే) లాలాగూడా నుంచి కాచీగూడా వరకు	3,50,000/-	10,000/-	19-9-58 తేదీన మధ్యాహ్నం 1-00 గంటవరకు
7. సికింద్రాబాద్ నుంచి హైదరాబాద్ వరకు (బ్రాడ్‌గేజి)	2,25,000/-	10,000/-	
8. హుసేన్‌సాగర్, వాడి మినహా హుసేన్‌సాగర్ జంక్షన్ నుంచి వాడి వరకు	1,50,000/-	7,500/-	
9. విశాఖపట్నం మినహా భాల్కి కలుపుకుని, విశాఖపట్నం నుంచి భాల్కి వరకు	1,50,000/-	7,500/-	
10. భాల్కి మినహా, పర్లి-వైజ్‌నాథ్ కలుపుకుని భాల్కి నుంచి పర్లి వైజ్‌నాథ్ వరకు	1,50,000/-	7,500/-	
11. సికింద్రాబాద్, కాచిగూడాల మధ్య ఉన్న భవనాలు మినహా సికింద్రాబాద్ నుంచి దోర్నాచలం వరకు	1,20,000/-	6,000'-	
నార్దరన్ డివిజన్			
12. మన్‌మాడ్ మినహా జాల్నా కలుపుకుని మన్‌మాడ్ నుంచి జాల్నా వరకు	1,25,000/-	6,250/	
13. పర్భని కలుపుకుని జాల్నా మరియు పర్లి-వైజ్‌నాథ్ మినహా జాల్నా నుంచి పర్భని వరకు మరియు పర్భనినుంచి పర్లివైజ్‌నాథ్ వరకు	1,25,000/-	6,250/-	
14. ముద్‌ఖేడ్ కలుపుకుని పర్భని మినహా ముద్‌ఖేడ్ నుంచి పర్భని వరకు	1 50,000/-	7,5000/-	19-9-58 తేదీన మధ్యాహ్నం 1-00 గంట వరకు
15. పూర్ణా మినహా కస్లేర్‌గాంవ్ కలుపుకుని పూర్ణా నుంచి కస్లేర్ గాంవ్ వరకు	1,00,000/-	5,000/-	
16. ముద్‌ఖేడ్ మినహా ఆదిలాబాద్ కలుపుకుని ముద్‌ఖేడ్ నుంచి ఆదిలాబాద్ వరకు	1,50,000/-	7,500/-	

ఇతర వివరాలను, 2 రూపాయలు ఖరీదుచేసే టెండరు ఫారములను (ఐటము 1 నుంచి 5 వరకు) 18-9-1958 తేది మధ్యాహ్నం 12 గంటల లోపున (ఐటము 6 నుంచి 16 వరకు) 18-9-1958 వ తేదీ మధ్యాహ్నము 12 గంటల లోపున సికింద్రాబాద్‌లోని సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్ శాఖ) వారి నుంచి పొందవచ్చును.

ఎ.ఐ.సి.సి. సమావేశానికి రు. 1 లక్షకుపైగా ఖర్చు

ఆహ్వాన సంఘ అంచనా

హైదరాబాద్, సెప్టెంబర్ 5

హైదరాబాద్ నగరంలో అక్టోబర్‌లో జరుగనున్న ఎ.ఐ.సి.సి. సమావేశానికి రు. 1,25,000 ఖర్చు జరగగలదని ఆహ్వాన సంఘ తొలి సమావేశం నేడిక్కడ శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షతలో జరిగినప్పుడు అంచనా వేయబడింది.

వివిధ పనులకు ఆహ్వాన సంఘం ఉప సంఘాల్ని నియమించినది. ఆర్థికోపసంఘంలో వాసుదేవనాయక్, కొత్తూరు సీతయ్యగుప్త, కల్వ సూర్యనారాయణ సభ్యులు, పెండాల్ కమిటీకి నవాబ్ మెహిదీ నవాజ్ జంగ్, వసతి ఉప సంఘానికి శ్రీ వి.వి. రాజు, ఆహార ఉపసంఘానికి శ్రీ కె. వి. రంగారెడ్డి, పబ్లిసిటీ కమిటీకి శ్రీ కొండా లక్ష్మణ్, సాంస్కృతిక కార్యక్రమాల కమిటీకి శ్రీ పట్టాభి రామారావు అధ్యక్షులు.

సెప్టెంబర్ 15 వరకూ ఆహ్వాన సంఘ సభ్యులు చేర్పించ బడగలరని శ్రీ పిడతల రంగారెడ్డి అన్నారు.

నిన్నటి సమావేశానికి రాష్ట్ర మంత్రులు 10 మంది, పి.సి.సి. కార్యదర్శులు శ్రీ రామచంద్రారెడ్డి, పెమ్మరాజు వెంకట్రావు, ఉభయ నగరాల మేయర్లు, నగరంలోని ఎం.పి.లు ఎం.ఎల్.ఏ.లు తదితరప్రముఖులు హాజరైనారు. (యు.పి.ఐ.)

తిరుపతి మున్సిపల్ అధ్యక్షుని తొలగింపు

హైదరాబాద్, సెప్టెం 5

తిరుపతి మునిసిపల్ కౌన్సిల్ అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించిన ఫలితంగా మునిసిపల్ అధ్యక్షుడు శ్రీ జి. వెంకటస్వామి నాయుడును ప్రభుత్వం అధ్యక్ష పదవినుండి తొలగించినది.

వ్యవసాయశాఖ
సూపరింటెండెంట్
మార్కెటింగ్ ఆఫీసర్స్ ఆఫీసు, వాంపల్లి రోడ్,
శ్రీ సోమయాజులు యీ విధముగా వ్రాస్తున్నారు: నేడు డాక్టర్ లుఖ్మాన్‌గారిచే నా కండ్లను పరీక్ష చేయించుకునే అవకాశం కల్గింది. వీరికి కంటి పరీక్ష చేయడంలో అనుభవమే గాకుండా మంచి నేర్పుకూడా ఉంది. కంటి పరీక్షను సరిగా చేయించుకోదలచిన వారందరికీ డా॥ లుఖ్మాన్ ప్రాప్రయిటర్ "జనతా ఆప్టిష్యన్స్" నిజాంపాహిరోడ్, హైదరాబాదు వారి వద్దకు వెళ్ళుమని నా సలహా, ప్రజాసేవ చేయడానికి భగవంతుడు వీరికి ఆయురారోగ్యాలు ఇచ్చుగాక. (సం. శ్రీ సోమయాజులు 29-11-57) (మార్కెటింగ్ ఆఫీసర్స్ కార్యాలయపు సూపరింటెండెంట్)

ఉస్మానియా జనరల్ ఆస్పత్రి ఆఫీసర్ ఇన్‌చార్జి-
వైద్యకళాశాల ప్రిన్సిపాల్
కార్యాలయం, హైదరాబాద్.

నోటీసు

ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో 1958 అక్టోబరు 1వ తేదీ నుండి ప్రారంభమయ్యే వైద్య-సాంఘిక కార్యకర్తల ఒక సంవత్సరపు శిక్షణ పొందుటకు ఆంధ్రప్రదేశ్ జన్మప్రాంతమై కనీసం యస్. యస్. యల్. సి. యోగ్యతకల అభ్యర్థినుల వద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థినులవయస్సు 20-25 సంవత్సరముల మధ్య వుండవలెను. బస్టు సైజు ఫొటోతోసహా విద్యాయోగ్యతా సర్టిఫికెటు, జన్మస్థల సర్టిఫికెటు నకళ్ళను దరఖాస్తుతో జతచేసి పంపవలెను ఈ శిక్షణకు మొత్తం 16మంది అభ్యర్థినులను ఎన్నుకుంటారు, వీరిలో 6 గురికి నెలకు 25 రూపాయల స్టయిపెండు చెల్లించబడుతుంది.

దరఖాస్తులు, దిగువ సంతకం చేసిన అధికారికి 19-9-58 న గానీ, తత్పూర్వంగానీ అందవలెను. 1959 సెప్టెంబరు 24వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో యింటర్వ్యూ జరుగుతుంది. అభ్యర్థినులు సర్టిఫికెట్ల మూల పత్రాలను వెంట తీసికొని, తమ సొంత ఖర్చులతో యింటర్వ్యూకు హాజరు కావలెను.

సం. యం. బహదూర్ ఖాన్
సూపరింటెండెంటు
ఉస్మానియా జనరల్ ఆసుపత్రి, హైదరాబాద్.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖ హైదరాబాద్

1959 మే నుండి వరంగల్లులో ప్రారంభించదలచిన పారిశ్రామిక శిక్షణ సంస్థలో ప్రవేశము కొరకు దరఖాస్తులు లోగడ కోరబడినవి. కాని భారత ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము యీ సంస్థను 1959 ఫిబ్రవరి 1వ తేదీనుండి ప్రారంభించ నిశ్చయించినందున యిప్పుడు ప్రవేశానికి వీలుండదని ప్రజలకు తెలియవరచడమైనది.

యింతకు ముందు దరఖాస్తులు పంపియున్న అభ్యర్థులు, 1959 జనవరిలో ప్రవేశము కొరకు మరల ప్రకటన జరిగిన తర్వాత కొత్తగా దరఖాస్తులు పంపుకొనవచ్చును.

సం. సి. వి. మూర్తి
డైరెక్టరు
సాంకేతిక విద్యాశాఖ, హైదరాబాద్.

సుల్తాన్‌బజార్ ఆసుపత్రి

హైదరాబాద్, సెప్టెం 5

సుల్తాన్‌బజార్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిని ప్రసూతి, స్త్రీల వ్యాధులు, సర్జరీలలో ప్రాక్టికల్ శిక్షణ కయి ఆయుర్వేద మరియు యునానీ విద్యార్థులకు ప్రాముఖ్యం కేటాయించినది.

ధర్మాదాయ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ ఎ. భగవంతరావు సెప్టెంబరు 9 వ తేదీ ఉ. 8 గంటలకు మునుగోడుకు బైలుదేరి వెళ్తారు. మునుగోడు చేనేత పారిశ్రామికసహకార సంఘానికి ప్రారంభోత్సవంచేసి తిరిగి వారుఅదేరోజు సా. 7 గంటలకు నగరానికి వస్తారు.

రైల్వే సర్వీస్ కమీషన్ మద్రాసు

ఎంప్లాయిమెంట్ నోటీసు నెం: 13/58/929.

సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజనులో అప్రెంటిస్ ఫైర్‌మన్, గ్రేడ్: "ఎ" రు. 75-105 (శిక్షణకాలములో రు. 60/- మామూలు కరువుభత్యములు కలిపి) స్కేలులో 142 పదవుల (పానల్‌కు 50 సహా) కు దరఖాస్తులు కోరబడుచున్నవి, నిమ్నతరగతులకు 9 పదవులు, కొండజాతులకు 8 పదవులు రిజర్వు చేయబడినవి. వయస్సు: 1-9-1958 కి 17 మరియు 21 సంవత్సరముల మధ్య యుండవలెను,

విద్యాయోగ్యతలు:- మెట్రిక్యులేషను లేక సమానపరీక్ష ప్యాసయి యుండవలెను. మంచి శరీరదార్ఢ్యము, ఆటలు, క్రీడారంగములలో మంచి అనుభవముగలవారికి ప్రాముఖ్యముయుండును. ఎత్తు:- 5' 4"

ఛెస్టు:- 30 గాలిపీల్చకుండ, దృష్టి అద్దములు లేకుండా మామూలు దృష్టికలిగి యుండవలెను.

నోటు :- మెట్రిక్యులేషన్ లేక సమానపరీక్షలో ఇంగ్లీషు లెక్కలలో 40 శాతము (నిమ్నతరగతి, కొండజాతులవారికి 35 శాతము) ప్రాంతీయభాషలో 35 శాతము మరియు ఇతర సబ్జెక్టులలో ప్రతి దానిలో 35 శాతము మార్కులకు తక్కువవచ్చిన అభ్యర్థులు దరఖాస్తులు పంపనవసరములేదు. అయితే అట్టి అభ్యర్థులు ప్రీయూనివర్సిటీ, ఇంటర్‌మీడియట్ లేక ఎక్కువ పరీక్షలు ప్యాసయినవారు దరఖాస్తులు పంపవచ్చును.

(2) నిమ్నతరగతి, కొండజాతుల అభ్యర్థులకు 5 సం॥ల హెచ్చు వయసు పరిమితి సడలింపబడును. రిజర్వ్డ్‌లు బోనఫయిడ్ కాందిశీకులు, మరియు వారి సర్వీసు అభ్యర్థులు (వారి సర్వీసు పొందినంతవరకు) గెజిటెడ్ ఆఫీసర్స్ లేక మేజస్ట్రేట్ల నుండి సర్టిఫికెట్ పొంది దరఖాస్తు వెంట జతపరచిన అభ్యర్థులకు 30 సం॥ వయసువరకు సడలింప బడును.

(3) ముఖ్యమైన రైల్వే స్టేషనుల నుండి (కమీషన్ ఆఫీసులోలేదు.) రు. 1/- చెల్లించి (నిమ్నతరగతి, కొండజాతులకు 25 న. పై.) నిర్ణీతఫారములో దరఖాస్తు పూర్తిచేసి, 29-9-1958 లోపు సెక్రెటరీ, రైల్వే సర్వీస్ కమీషన్ త్యాగరాయనగర్ మద్రాసు- 17 కు అందునట్లు పంపవలెను.

దరఖాస్తులవెంట (15 న. పై.) స్టాంపుగల స్వంత అడ్రసు కవరు జతపరచినట్టి అభ్యర్థులకు దరఖాస్తులఫలితము తెలియజేయబడును.

(4) ఏవిధమయిన సంప్రదింపులు జరిపేయెడల అనర్హతగా పరిగణింపబడును.

9 వ సంయుక్తమహత్తర వారం
అసమాన అపరూపమైన
సంగీతముతో కూడిన చిత్రం

బాంబే ఫిలిమ్స్ వారి
"యహూది"

తా॥ సోహరాబ్ మోడి, దిలీప్‌కుమార్, మీనాకుమారి, నిగార్, నజీర్ హుసేన్, అన్వర్, కక్కు & కమలాలక్ష్మణ్.

నిర్మాత: సాదిక్ బి. వాచ.
దర్శకత్వం: బిమల్ రాయ్.
సంగీతం: శంకర్ జైకిషన్.

జమ్ ఉద్
హైదరాబాద్.
రాయల్
హైదరాబాద్.
చిత్రా
సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 3-30, 6-30, 9-30.
(శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల)
(Trupix)

నేడు మధ్యాహ్నము 12-15 గం॥ నుండి బ్రహ్మాండమైన విడుదల.

జంటనగరములలో విజయవంతమైన స్వాగతమును పొందుచున్నది.

ఎన్నడూ రానటువంటి అసమాన కథావస్తువు.

బి. ఆర్. ఫిలిమ్స్ వారి,

సాధనా

తా: వైజయంతిమాల, సునీల్‌దత్, లీలాచట్నీస్, మన్‌మోహన్‌కృష్ణ, రాధాకృష్ణ.

నిర్మాత దర్శకులు. బి. ఆర్. చోప్రా. సంగీతం: యస్. దత్తా.
లిరిక్స్: సాహిర్. కథ, డైలాగ్స్: పండిట్ ముఖ్‌రమ్ శర్మ.

-: ఒకే పర్యాయము :-

దీపక్ & అజంతా
హైదరాబాద్. సికింద్రాబాద్.

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు. 12-15; 3-30; 6-30; 9-30 గం.	శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు. 12-45; 3-30; 6-30; 9-30 గం.

హెచ్చు తరగతులకు అడ్వాన్సుబుకింగ్ రోజూ ఉ॥ 11-0 గం॥నుండి 1-0 గం॥ వరకు కలదు.

ప్రతి బుధవారము రాత్రి 9-00 గం॥ మరియు ప్రతి ఆదివారం ఉ॥ 10-45 గం॥ లకు రేడియో సిలోన్‌నుండి ఈ చిత్రగాథను వినండి.

ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ రిలీజ్.

(Cima)

నేటి రాత్రి నేటి రాత్రి

కుటుంబములకు ఉత్తమ సాంఘిక చిత్రము.
నేడే మీ కుటుంబములతోను, స్నేహితులతోను నేడేచూచి ఆనందించండి!

గాంధి & చోక్షి వారి
* నయా కదమ్ *

తా॥ బాలరాజ్ సహాని, సులోచన, దేశిఇరాని, లలితాపావర్, నజీర్ హుసేన్, ఆగ, భగవాన్.
దర్శకత్వము: ఎన్. కె. వాలి.

మినర్వా - సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు :- 3-30; 6-30; 9-30 గం॥

మధ్యతరగతి కుటుంబము జీవితములను చిత్రించిన గాథ.

పుష్ప పిక్చర్స్ వారి *ఘర్ సంసార్ *

తా॥ నర్గిస్, బాల్‌రాజ్ సహాని, రాజేంద్ర కుమార్, కమ్మూ, షమ్మి, జానివాకర్.

దర్శకత్వం: వి. యం. వ్యాస్ సంగీతం: రవి.
లిరిక్స్: మజ్‌రూహ్.

తదుపరి మార్పు:
అశోక్- హైదరాబాద్. & మనోహర్- సికింద్రాబాద్.
(Trupix) విజయ రిలీజ్.

4 వ మహత్తరవారం
జార్ ప్రొడక్షన్స్ వారి
24 గంటలు

తా॥ షకీల, ప్రేమ్‌నాథ్, కె. యన్. సింగ్, నిషి.

లిబర్టి & ప్యారడైజ్
హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
రషీద్ మెహతా రిలీజ్.

CIMA

Edited Printed and Publishedby N. Narotham Reddy M. A for the Golkonda Publication Ltd at the Golkonda PatrikaPress Hyderabad(A.P)